
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 23 జనవరి 2026 16 పేజీలు



## దేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన ఏఐఎస్ఎఫ్




2లో

సమ్మక్కసారలమ్మల స్ఫూర్తితో ఉద్యమించాలి సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహా సభల ర్యాలీలో నారాయణ





# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

2లో

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం.. మంత్రి ధనసరి సీతక్క**

**భూపాలపల్లిలో రూ.2కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రామాలయం నుండి 5 ఇంక్లైన్ రోడ్డు వరకు రూ.200 లక్షలతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు.




# వినూత్న విధానానికి.. శ్రీకారం

2లో

ఫోన్ చేస్తే ఇంటికే రానున్న పోలీసులు

సత్వర న్యాయం అందించేందుకు చర్యలు

ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

డిజిపి ఆదేశాల మేరకు అమలు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : ప్రజలకు పోలీస్ శాఖ సేవలు రోజురోజుకు దగ్గరవుతున్నాయి. వినూత్న విధానాలను ప్రవేశ పెడుతూ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుంది. ఫిర్యాదులపై వెంటనే స్పందించేందుకుగాను ఇంటి వద్దకే పోలీసులు రానున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు, సైబర్ క్రైమ్స్ జరగకుండా నివారించేందుకు, రోడ్డు భద్రతా చర్యలు ప్రతి ఒక్కరూ పాటించేందుకు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్ నివారణకు, ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో పోలీస్ శాఖ ప్రజలకు ఎంతో విలువైన సేవలు అందిస్తుంది.

# వినూత్న విధానానికి శ్రీకారం

### ఫోన్ చేస్తే ఇంటికే రానున్న పోలీసులు
### సత్వర న్యాయం అందించేందుకు చర్యలు
### ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు
### డిజిపి ఆదేశాల మేరకు అమలు




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** ప్రజలకు పోలీస్ శాఖ సేవలు రోజురోజుకు దగ్గరవుతున్నాయి. వినూత్న విధానాలను ప్రవేశ పెడుతూ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుంది. ఫిర్యాదులపై వెంటనే స్పందించేందుకుగాను ఇంటి వద్దకే పోలీసులు రానున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు, సైబర్ క్రైమ్స్ జరగకుండా నివారించేందుకు, రోడ్డు భద్రతా చర్యలు ప్రతి ఒక్కరూ పాటించేందుకు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, డ్రగ్స్ నివారణకు, ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో పోలీస్ శాఖ ప్రజలకు ఎంతో విలువైన సేవలు అందిస్తుంది. ఈ నేపథ్యంలో మరో అడుగు ముందుకేసి ఫోన్ చేస్తే చాలు బాధితుల ఇంటి వద్దకు పోలీసులు వచ్చి ఫిర్యాదులను తీసుకొని వెంటనే ఇంటి వద్ద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రారంభించారు. జిల్లాలో పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర కానున్నాయి. పోలీస్ స్టేషన్ కి రాలేనటువంటి పరిస్థితులు ఉంటే ఫోన్ చేసి సమాచారాన్ని ఇవ్వవచ్చు. వెంటనే పోలీసులు ఫిర్యాదుదారుల ఇంటికి వెళ్లి న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటారు. నూతన విధానం ద్వారా శారీరక దాడులకు గురయ్యే వారికి ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలకు, బాలలకు ర్యాగింగ్ కు గురయ్యే విద్యార్థులకు వేధింపులకు గురయ్యే మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మైనర్ వేధింపులు గృహహింస వంటి కేసుల్లో బాధితులకు ఈ విధానం ఉపయోగపడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా డీజీపీ ఆదేశాల మేరకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో కూడా పోలీస్ స్టేషన్ల పరిధిలో నూతన విధానం అమలు చేస్తున్నారు. ఆయా గ్రామాల నుంచి పోలీస్ స్టేషన్ కి రావాలంటే కొందరికి సౌకర్యం లేకపోవడం ఇబ్బంది కలుగుతుంది. రవాణా సౌకర్యం లేకపోవడం, పోలీస్ స్టేషన్ నివాస గ్రామాలకు దూరంగా ఉండటం తదితర కారణాలతో ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారు. నూతన విధానంతో ఇబ్బందులు తొలగనున్నాయి. ఒక్క ఫోన్ చేస్తే పోలీసులే బాధితుల ఇళ్లకు చేరుకుంటారు. రోజురోజుకు పోలీసుల సేవలు విస్తృతమవుతున్నాయి. ఒక్కటని కాదు ఎక్కడ సమస్య ఉన్నా అక్కడ పోలీస్ శాఖ సిబ్బంది వాలి ప్రజల రక్షణకు చర్యలు తీసుకుంటుంది. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలకు పూర్తిస్థాయి రక్షణ కల్పించేందుకు వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని పలువురు అంటున్నారు.




# దేశ స్వాతంత్రం కోసం ఆవిర్భవించిన ఎఐఎస్ఎఫ్

### సమ్మక్కసారలమ్మ ల స్ఫూర్తితో ఉద్యమించాలి
### సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ
### ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభల ర్యాలీలో నారాయణ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** సమ్మక్కసారలమ్మ లు స్వేచ్ఛ, సమానత్వం కోసం, శాంతి, ఐకమత్యం కోసం పోరాడిన వీరవనితలని, వారి స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ పిలుపునిచ్చారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన సీపీఐ శతవసంతాల బహిరంగ సభ, పార్టీ జాతీయ కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలలో పాల్గొన్న అనంతరం నారాయణ పార్టీ నాయకులతో కలిసి మేడారం సందర్శనకు ములుగు మీదుగా వెళుతున్న తరుణంలో ములుగు జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా 2వ మహాసభల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల భారీ ర్యాలీ ప్రదర్శనను చూసి ఆగి సందర్శించి మద్దతు పలికి విద్యార్థులను పలకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె నారాయణ మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భవించి దేశ స్వాతంత్రం కోసం ఉద్యమించిందని ఏకైక విద్యార్థి సంఘమని, పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. సమ్మక్కసారలమ్మ లు స్వేచ్ఛ, సమానత్వం కోసం, శాంతి, ఐకమత్యం కోసం పోరాడిన వీరవనితలని కొనియాడారు. వారి ఉద్యమ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర నాయకులు విజయ సారథి, పంజాల రమేష్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ ఎ స్టాలిన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, నాయకులు నేరెళ్ల జోసెఫ్, అనుముల రాజ్ కుమార్, దుర్గం శివకుమార్, కుమ్మరి రంజిత్, కొండగొర్ల సాయి కుమార్, చెన్నూరి రామ్ చరణ్, జాడి మహేష్, సునర్కని రణధీర్, చీల దేవేందర్, బోడ సాయి, కృష్ణ, రమ్య, సౌజన్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ప్రణాళికతో ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి..

–రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

–సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో పిలుపునిచ్చిన మంత్రి సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ప్రభాతవార్త :** గ్రామాలు కన్నతల్లి లాంటివని, గ్రామాభివృద్ధికి చేసిన సేవలు కలకాలం గుర్తుండి పోతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరుగుతున్న సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామా ల అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పంచాయతి లకు వచ్చే నిధులపై పూర్తి అవగాహన కలిగి, వాటిని సమర్థంగా వినియోగించి సమగ్ర అభివృద్ధి సాధించాలని సూచించారు. పదవులు తాత్కాలికమని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని చిరస్థాయిగా పేరు నిలిచేలా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ఇప్పటికే రూ.237 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచులు, సర్పంచులు సమన్వ యంతో ప్రజల గుండెల్లో నిలిచే పనులు చేయాలని సూచించారు. గ్రామస్థాయి మాస్టర్ ప్లాన్ రూపొందించుకొని, గ్రామసభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు త్వరలో మంజూరవు తాయని తెలిపారు. పుట్టి పెరిగిన ఊరికి రాష్ట్ర, జాతీయ అవార్డులు సాధించేలా కృషి చేయాలని, ఇష్టంతో కష్టపడి పనిచేయా లని సర్పంచులకు సూచించారు. మహిళా సంఘాల ద్వారా అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో సర్పంచులు భాగస్వాములు కావాలని కోరారు. కటిక పేదరిక నిర్మూలన, చిన్నపిల్లల వివాహాల నివారణలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు. అధికారం ఉందని నిధుల దుర్వినియోగ గానికి పాల్పడవద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా సమ్మక్క-సారక్క జాతరకు సర్పంచులను ఆహ్వానించారు. అనంతరం శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక వనరుల ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకునే సమగ్ర కార్యాచరణ రూపొందించాలన్నారు. మూడు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేయాలని సూచించారు. సర్పంచ్ గ్రామ ప్రథమ పౌరుడని, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేవకుల్లా పనిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. శిక్షణలో ఇచ్చిన అంశాలపై పూర్తి అవగాహన కలిగి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల



అమలులో సమగ్ర పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభి వృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం..
### మంత్రి ధనసరి అనసూయ సీతక్క - భూపాలపల్లిలో రూ.2కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూపాలపల్లి జిల్లా కేంద్ర సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పంచాయ తీరాజ్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని, మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలిస్తున్న పథకాల్లో ఉచిత బస్సు సౌకర్యం (ఆర్టీసీకి నెలకు 400 కోట్లు), మండల సమాఖ్యలకు బస్సులు (ఒక్కటికి 70 వేల ఆదాయం), ఐకెపి ధాన్య కొనుగోలు కేంద్రాలు, పాఠశాల యూనిఫామ్ కుట్టడం (30 కోట్ల ఆదాయం), 560 మందికి దుకాణాలు, ఇందిరమ్మ ఇల్లు రుణాలు (లక్ష రూపాయలు), ఫిష్ అవుట్‌లెట్లు, సోలార్ పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు వంటివి ఉన్నాయి. మహిళా సంఘ సభ్యుల మరణానికి 10 లక్షల సాయం (410 మందికి అందించాం), రుణ బీమా (2 లక్షల మాఫీ), 60 లక్షల సభ్యులు, మార్చి వరకు చీరెలు పంపిణీ, 3500 కోట్ల పావల వడ్డీ సర్దుబాటు చేశామని తెలిపారు. శాసనసభ్యు గండ్ర సత్యనారాయణరావు మున్సిపాలిటీ అభివృద్ధికి 63 కోట్లు, వార్డులకు 15 కోట్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు (విడిసీలకు 10 ఎకరాలు), రేషన్ కార్డులు (6 కేజీల బియ్యం), 21,000 కోట్ల రుణమాఫీ, 600 ఇందిరమ్మ ఇళ్లు, ఆసుపత్రి ఎమ్మారై (12 కోట్లు), 203 పోస్టుల భర్తీ, 14 కోట్ల ఆధునీకరణ, ఏటీసీ, నర్సింగ్ కళాశాలలు, మహిళా సంఘ భవనం (5.50 కోట్లు) వంటివి చెప్పారు. కలెక్టర్ రాహుల్ శర్మ 21,326 మందికి చీరెలు, 38 ధాన్య కేంద్రాలు, 10 మండలాలకు బస్సులు, 3 ఫిష్ మొబైల్ అవుట్‌లెట్లు, 2 మెగావాట్ సోలార్ ప్లాంట్లు, కుట్టు మిషన్ల ప్రస్తావించారు. ముందుగా సుభాష్ కాలనీలో 2 కోట్లతో సీసీ రోడ్, కాలువ శంకుస్థాపన చేశారు. ఎస్పీ సంకీర్త్, చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా కొండాపూర్ సబ్‌స్టేషన్ పనులు

నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారుల చేత సబ్ స్టేషన్ మంజూరి చేయించింది. ఈ నేపథ్యంలో శరవేగంగా సబ్ స్టేషన్ పనులు జరగడంతో మండలంలోని కొండాపూర్ గ్రామంలోని సబ్ స్టేషన్ పనులను సంబంధిత విద్యుత్తు శాఖ డిఈ లక్ష్మణ్ తోపాటు. కాంట్రాక్టు ఏడి దొంతి రెడ్డి జానకి రామ్ రెడ్డి, గురువారం పరిశీలించారు. పనులపై సంబంధిత నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అబ్బరబోయిన లలిత సురేష్, మాట్లాడుతూ.. మండలంలోని మారుమూల గ్రామం గా ఉన్న కొండాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఇటీవల సబ్ స్టేషన్ మంజూరి కావడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. మారుమూల గ్రామంలో నాణ్యమైన విద్యుత్తు అందించి వ్యవసాయానికి గృహ అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు శరవేగంగా సబ్ స్టేషన్ పనులు జరుగుతున్నాయని ఆమె తెలిపారు ఈనెల 26వ తేదీ సోమవారం నుండి విద్యుత్ సప్లై ప్రారంభమవుతుందని సంబంధిత శాఖ అధికారులు తెలియజేసినట్లు ఆమె పేర్కొన్నారు. సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం చొరవ చూపిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి గ్రామస్తులతోపాటు సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఎంపీడీవోను వెంటనే నియమించాలి

నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల అభివృద్ధి అధికారి లేకపోవడంతో మండల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ ఇబ్బందులను అధిగమించేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే ఎంపీడీవోను వెంటనే నియమించాలని ప్రభుత్వం తో పాటు సంబంధిత ఉన్నతాధికారులను బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ నెల 31 నుండి నేటి వరకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న శుభ నివాస్ సెలవులు తీసుకోవడంతో ఆయా పనుల నిమిత్తం వచ్చే మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అతిగతి లేని ఎంపీడీవో కార్యాలయంగా నల్లబెల్లి ఎంపీడీవో కార్యాలయం మారిందని ఆయన దియబెట్టారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే నల్లబెల్లి మండల అభివృద్ధి అధికారిని నియమించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు.మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమార స్వామి. సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వరరావు.వల్లే పర్వతాలు. బొట్ల ప్రతాప్.మండల కార్యదర్శిలు భూర కృష్ణ. ఒడెల అశోక్. నాయకులు నాగిరెడ్డి.రాజిరెడ్డి. చిరంజీవి.సాగర్.మధుకర్.వినయ్. తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి...

కాటారం, జనవరి 22, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, కూలీలకు అండగా నిలవాలని టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, కాటారం మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ డిమాండ్ చేశారు. టీపీసీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు మారుమూల ప్రాంతాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**–ఉపాధి కూలీలకు అవగాహన..**

ఈసందర్భంగా అంగోతు సుగుణ జగిత్యాల జిల్లాలోని ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని విమర్శిస్తూ, ఈ చట్టం మనుగడ కోసం, కూలీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని భరోసా ఇచ్చారు. ఉపాధి హామీ పనులపై కూలీలకు అవగాహన కల్పించారు.



**–మహిళా ఆరోగ్యంపై చైతన్యం..శానిటరీ ప్యాకెట్ల పంపిణీ...**


మారుమూల ప్రాంతాలలోని మహిళలు, విద్యార్థినీల ఆరోగ్యంపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించింది. మొగిలి సునీతరావు పిలుపు మేరకు మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాలను అంగోతు సుగుణ వివరించారు. అనంతరం విద్యార్థినీలకు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ తరపున శానిటరీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం మహిళలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**–కాంగ్రెస్ సేవలకు ప్రజల కృతజ్ఞతలు..**

మారుమూల ప్రాంతాల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సేవలు మరవలేవని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో తమ వద్దకు వచ్చి అవగాహన కల్పించడంతో పాటు సామాజిక సేవలు అందిస్తున్నందుకు అంగోతు సుగుణకు, పార్టీ నాయకత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం భూసేకరణపై అవార్డు విచారణ

కాటారం, జనవరి 22, ప్రభాతవార్త



చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించ తలపెట్టిన భూసేకరణ ప్రక్రియలో భాగంగా గురువారం చిదినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొప్పారంకు సంబంధించిన (20ఎకరాల 28గుంటలు) అధికారులు అవార్డు విచారణను నిర్వహించారు. విచారణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమేష్, కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు, సీకెబిల్ ఎస్‌నాయబ్ తహశీల్దార్ కృష్ణ, సంబంధిత సిబ్బంది, ఇరిగేషన్ అధికారులు. గిర్దావర్, సర్వేయర్‌లు పాల్గొన్నారు. భూసేకరణకు సంబంధించి రైతులకు అందవలసిన పరిహారం, భూమి వివరాలు, ఇతర సాంకేతిక అంశాలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. కార్యక్రమంలో చిదినేపల్లి, ప్రతాపగిరి సర్పంచ్‌లు బాల్నే జగదీశ్వర్ రెడ్డి, పూర వెంకటేశ్వర రావు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. భూసేకరణపై తమకున్న అభిప్రాయాలను, సందేహాలను రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పారదర్శకమైన పద్ధతిలో విచారణ పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు సహకరించాలని అధికారులు కోరారు. తదుపరి చర్యల నిమిత్తం ఈ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

## నకిలీ బీసీ ధృవీకరణపై హైకోర్టు తీర్పు..

మహదేవపూర్, జనవరి 22, ప్రభాతవార్త

కాళేశ్వరం గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి నకిలీ బీసీ గాండ్ల కుల ధృవీకరణపై హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఇది బీసీ వర్గాలకు కీలక విజయమని బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అడప సమ్మయ్య తెలిపారు. కాళేశ్వరంలోని హరిత హోటల్‌లో విలేకరుల సమావేశంలో సమ్మయ్య మాట్లాడారు. రాజ్యాంగ విలువలను రక్షించిన హైకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కమిషన్, తహశీల్దార్‌ల పాత్రను ప్రశంసించారు. హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మోహన్ రెడ్డి ఎన్నికను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ ధృవీకరణల వల్ల నిజమైన బీసీలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని హెచ్చరించారు. బీసీలకు న్యాయం కావాలంటే పోరాటం ఆగదని స్పష్టం చేశారు. సమావేశంలో కాళేశ్వరం బీసీ ఐక్య వేదిక గౌరవ సహదారులు మెంగాని అశోక్, ఉపాధ్యక్షులు గోర దేవయ్య, మాచర్ల కిరణ్, కార్యదర్శి దూది శ్రీనివాస్, కంకణాల బాపు, బొల్లం సురేష్, వార్డు సభ్యులు ఇమ్రాన్, శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సదవలి తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి: డిసిపి

జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :



ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. గురువారం రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా జనగామ పట్టణంలో డీసీపీ రాజమహేందర్‌రెడ్డి వాహనదారులకు హెల్మెట్లు బహుకరించి రోడ్డుభద్రతపై ముఖ్యసూచనలు చేయడంతోపాటు హెల్మెట్‌లు ధరించి బైక్‌ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ ప్రతీ వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలి అని తెలిపారు. ముఖ్యంగా టూవీలర్ నడిపే వారు, వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాల సమయంలో తలకు గాయాలు తగ్గి ప్రాణనష్టం నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వాహనదారులు వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ అనుసరించడం, రాంగ్ రూట్‌లో వెళ్లకుండా ఉండటం, మొబైల్‌ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయడం వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్‌కు సంబంధించి ఏఎస్‌పీ పండరి చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థునిగా బరిలో నిలిచిన బొమ్మెర స్వప్న భర్త నరేందర్ తోపాటు మరో 3 కుటుంబాలు వార్డు సభ్యుడు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టే తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తమ పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, వట్టే శ్రీనివాసరెడ్డి, మేడిపల్లి అశోక్, సమ్మెట బిక్షపతి, బట్టే రవి కిరణ్ రెడ్డి, కుక్కల సాంబరాజు, స్వామి, సారయ్య తదితరులు ఉన్నారు.

## ఫార్మసీ డీన్‌గా ఆచార్య ఎన్. ప్రసాద్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ డీన్ గా ఆచార్య ఎన్.ప్రసాద్‌ను నియమిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ప్రస్తుత డీన్ ఆచార్య జి.సమ్మయ్య పదవికాలం పూర్తి కావటంతో ఈ ఖాళి ఏర్పడింది. ఆచార్య ప్రసాద్ 2007వ సంవత్సరం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ప్రవేశించి, 2019 లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2022వ సంవత్సరంలో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌గా, హాస్టల్ల డైరెక్టర్‌గా, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా, యూనివర్సిటీ ఐ.పి.ఆర్. సెల్ సంచాలకులుగా పని చేశారు. ఆచార్య ప్రసాద్ 8పేటెంట్ లు పొందారు. ఆచార్య ప్రసాద్ పర్యవేక్షణలో ఏడుగురు పీహెచ్‌డీ, 66 మంది ఎంఫార్మసీ చేశారు. 79కి పైగా జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి వేదికలలో పత్రాలు సమర్పించారు. 2024 సంవత్సరం తెలంగాణా ప్రభుత్వ ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు పొందారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని స్టాండ్ ఫోర్డ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లో పోస్ట్ డాక్టోరల్ ఫెలో గా పని చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య ప్రసాద్‌ను అభినందించారు.




## పాఠశాల విద్యార్థులకు 'ఫోటో క్యాలెండర్‌ల' పంపిణీ

**-ఆకట్టుకున్న తాడిచర్ల పాఠశాల విద్యార్థుల ముఖచిత్రాలు**

మల్హర్‌రావు, జనవరి 22, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ ఎస్‌సి కాలనీ నందు విద్యార్థులకు పాఠశాలలో జరిగిన వివిధ కార్యక్రమాలు ప్రతిబింబించేలా మరియు విద్యార్థుల యొక్క వ్యక్తిగత ఫోటోలతో క్యాలెండర్లను ప్రధానోపాధ్యాయులు గీతా ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. గతంలో ఈ పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయుడు మహేష్ తన తనయుని జన్మదిన సందర్భంగా క్యాలెండర్లకు కావలసిన ఆర్థిక సహాయం చేసి విద్యార్థులకు అందించడం జరిగింది. ఇట్టి మండల విద్యాధికారి బి.లక్ష్మణ్ బాబు, తాడిచెర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి.తిరుపతి, గతంలో ఇదే పాఠశాల పనిచేసిన ప్రధానోపాధ్యాయులు బి.సదానందం, పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, సురేష్, సిఆర్పి సమత, ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-విద్యుత్ శాఖ కాటారం డిఈ నాగరాజు**

**-తాడిచర్ల గ్రామంలో విద్యుత్ ప్రజాబాట**

మల్హర్‌రావు, జనవరి 22, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో గురువారం కాటారం డిఈ నాగరాజు ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఈ మాట్లాడుతూ విద్యుత్ సరఫరా లో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అవసరాలకు వినియోగించే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. గ్రామ సర్పంచ్ బండి స్వామి, కొయ్యూరు ఏఈ శేఖర్, లైన్‌మెన్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వాయిపేటలో ఫైనాన్స్ లిటరసీ స్పెషల్ క్యాంప్

పలిమెల, జనవరి 22, ప్రభాతవార్త

పలిమెల మండలంలోని సర్వాయిపేటలో నేడు శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బిఐ) ఆధ్వర్యంలో గ్రామ స్థాయి ఫైనాన్స్ లిటరసీ స్పెషల్ క్యాంప్‌ను ఉదయం 9:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా లీడ్ బ్యాంకు అధికారి, పలిమెల ఎస్సై, టీజీబి బ్యాంక్ మేనేజర్, జానపద కళాకారులు హాజరై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ శిబిరంలో సైబర్ నేరాలు, ఇన్సూరెన్స్ పథకాలు, డిఈఎఫ్ ఖాతాలు, రీ-కేవైసీ ప్రక్రియ, ఇతర బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కావున గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు, యువత పాల్గొని శిభిరాన్ని విజయవంతం చేయాలని సర్వాయిపేట పంచాయతీ పాలకవర్గం విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం నీరుగారుస్తుంది

**-కాటారం కాంగ్రెస్ నాయకుల ధ్వజం**

కాటారం, జనవరి 22, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ నిరుపేదల పొట్ట కొడుతూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నీరుగారుస్తున్నారని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమనూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్ తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఇజీఎస్) పేరు నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం చింతకాని, బయ్యారం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూలీలకు పథకంలో జరుగుతున్న మార్పులపై అవగాహన కల్పించి, కరపత్రాలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు పని హక్కును కల్పిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రారంభించిందని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ పథకం పేరును బిపి జి రాంజి పథకంగా మార్చడమే కాకుండా, నిధుల కేటాయింపులో కోత విధిస్తూ రాష్ట్రాలపై అదనపు భారం మోపుతోందని మండిపడ్డారు. దీనివల్ల ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ రెవెళ్ళి సమ్మయ్య, బయ్యారం సర్పంచ్ లింగయ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, ఉప సర్పంచులు రాకేష్, శ్రీనివాస్, నాయకులు భాస్కర్, సత్తయ్య, రాజబాపు, దబ్బెట రాజేష్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తులకు కొంగు బంగారం నాగులమ్మ దేవాలయం

**-కొయ్యూరు నాగులమ్మ జాతరకు సర్వం సిద్ధం..**

**-ఏఎంఆర్ సౌజన్యంతో ఆలయంలో అభివృద్ధి పనులు**

**-28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు జాతర**

**-ఏఎంఆర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పులిహోర పంపిణీ**

మల్హర్‌రావు, జనవరి 22, ప్రభాతవార్త




మండలంలోని కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో గల నాగులమ్మ దేవాలయం జాతరకు ముస్తాబయింది. భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న నాగులమ్మ దేవాలయాన్ని తాడిచర్ల ఓసీపీలో బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఎంఆర్ కంపెనీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పటికే ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులకు కలగకుండా సౌకర్యాలు కల్పించగా జాతర నిర్వహణకు ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మరమ్మత్తు పనులు పూర్తయినట్లు ఆలయ, జాతర కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 28, 29, 30న మూడు రోజుల పాటు జాతర నిర్వహించనున్నారు. జాతరకు వచ్చే భక్తులకు కూడా ఎమ్మార్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కొనసాగుతుంది. ప్రస్తుతం దేవాలయం వద్ద మేడారం మహా జాతర సందర్భంగా రద్దీ కొనసాగుతుంది. జాతరకు మరమ్మత్తు పనుల పూర్తిపట్ల భక్తులు, జాతర, ఆలయ కమిటీ సభ్యులు ఏఎమ్మార్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

కాటారం, జనవరి 22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన కడారి సమ్మయ్య మృతి పట్ల కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న కడారి సమ్మయ్య బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. సమ్మయ్య మరణవార్త తెలిసిన వెంటనే మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య గురువారం ఉదయం వారి నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోకూడదని, వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, వార్డ్ మెంబర్లు పసుల మొగిలి, తోట్ల శ్రీకాంత్, డాక్టర్ బండి శ్రీనివాస్, భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్ యాదవ్, మాచెర్ల రాజేందర్, మృతుని కుటుంబ సభ్యులు కడారి మల్లయ్య, కడారి వెంకటస్వామి, కడారి రమేష్, కడారి శేఖర్ తదితరులు ఉన్నారు.

## మహాముత్తారంలో సిఎం కప్ క్రీడా సంబరాలు

**-పాల్గొన్న సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొండగొర్ల బాపు**

మహాముత్తారం, జనవరి 22, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సీఎం కప్- 2026 క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ పోటీలకు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు భారీగా తరలివచ్చారు.

-క్రీడలను ప్రారంభించిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొండగొర్ల బాపు..

ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, మహాముత్తారం సర్పంచ్ కొండగొర్ల బాపు హాజరై, క్రీడా జెండాను ఆవిష్కరించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మంచి వేదికను కల్పిస్తోందని, దీనిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉపసర్పంచ్ రాంనేని పూజిత, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శైలజ, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ పుణ్యవతి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సురేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో మహాశివరాత్రి జాతరకు టెండర్ల నిర్వహణ

మహాదేవపూర్, జనవరి 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం మహాశివరాత్రి జాతరా ఏర్పాట్ల కోసం లైటింగ్, సౌండ్ సిస్టమ్, టెంట్ హౌస్ సామగ్రి, వాల్ పోస్టర్లు, పూలదండ అలంకరణ సప్లై చేయడానికి టెండర్లు నిర్వహించారు. అలాగే 2026-27 సంవత్సరానికి వివిధ రకాల సామగ్రి సప్లై టెండర్లు కూడా జరిగాయి. ఈ టెండర్లలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్ సిబ్బందితో పాటు అనేక మంది టెండర్‌దారులు పాల్గొన్నారు. దేవస్థాన నిర్వహణలో భాగంగా ఈ టెండర్లు విస్తృతంగా ప్రకటించబడి, స్థానిక వ్యాపారులు, సరఫరాదారుల నుంచి మంచి స్పందన వచ్చింది. మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగేలా అన్ని అవసర సామగ్రిని నాణ్యమైన రేట్లకు సరఫరా చేయడానికి ఈ టెండర్లు నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయ అధికారులు టెండర్ నియమాల ప్రకారం అన్ని బిడ్స్‌ను పరిశీలించి, త్వరలో ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ టెండర్లు ద్వారా దేవస్థానం అవసరాలు సమర్థవంతంగా తీర్చుకునే అవకాశం ఉందని తెలిపారు. స్థానికులు, భక్తులు ఈ ఉత్సవాలకు సంబంధించి మరిన్ని వివరాల కోసం దేవస్థాన అధికారులను సంప్రదించవచ్చునని తెలిపారు.

# పెట్టుబడిదారి పాలకుల విధానాల వల్లే పెరుగుతున్న అసమానతలు

దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త





సమాజ పరిణామ క్రమాన్ని శాస్త్రీయంగా అంచనా వేసిన ఏకైక సిద్ధాంతం మార్క్సిజమేనని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆర్థిక అసమానతలు పెరగడానికి పెట్టుబడి దారి పాలకుల విధానాలే కారణమని అందుకు దోపిడీకి గురయ్యే శ్రామికులంతా ఐక్యంగా ప్రజా పోరాటాలను నిర్మించడమే ప్రత్యామ్నాయమని తెలిపారు. గురువారం భారత మార్క్సిస్ట కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ(యు) రాష్ట్రస్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ అధ్యక్షతన గిర్ని బావిలోని జి.ఆర్. బి కన్వెన్షన్ హాల్ లో ప్రారంభం అయ్యాయి. అంతకుముందు పార్టీ జెండాను పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశంలో కుల మత ప్రాంత ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని కొద్ది మంది దగ్గర అంతులేని సంపద పోగుపడుతున్నదని శ్రామికులు ఎంత శ్రమించినా కనీస అవసరాలు తీరడం లేదని ఈ క్రమంలో దోపిడి పెరిగి ప్రజల మౌలిక సదుపాయాలు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ రాజకీయాలను చేస్తూ తాత్కాలిక ప్రలోభాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక పెట్టుబడిదారులతో కలిసి దోచుకు తింటున్నారని ఇలాంటి పరిస్థితులను మార్క్స్ ముందే అంచనా వేసి మార్క్సిజాన్ని రాసి సమాజానికి దిక్సూచిగా నిలిచాడని ఆయన చెప్పిన విధంగా పెట్టుబడిదారీ సమాజం తన గొయ్యిని తానే తవ్వుకుంటుందని అన్నట్లుగానే శ్రమ దోపిడీతో సంపదను పెంచుకుంటూ కష్టజీవుల కనీస అవసరాలు తీర్చకుండా నిరుద్యోగం దారిద్యం ఆకలి చావులు ఆత్మహత్యలు పెంచి పోషిస్తున్నారని ఈ క్రమంలో ప్రజా ఉద్యమాలు బలపడకుండా అస్తిత్వ ఉద్యమాలను ప్రోత్సహిస్తూ నిర్బంధం ప్రయోగిస్తూ అధికార పబ్బం గడుపుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సమాజ పరిణామ క్రమాన్ని సరైన పద్ధతుల్లో అవగాహన చేసుకుని వర్గ సామాజిక ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

**-2026 క్యాలెండర్ ఆవిష్కరణ.....**

పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 పార్టీ క్యాలెండర్ ను పార్టీ సీనియర్ నాయకులు కోట నరసింహారెడ్డి వల్లెపు ఉపేందర్ రెడ్డి, నాగెల్లి కొమురయ్య లతోపాటు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసరెడ్డి, కుంభం సుకన్య తుకారాంనాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, కనకం సంధ్య, తుడుం అనిల్‌కుమార్, జబ్బర్ నాయక్, కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర దానయ్య, నర్ర ప్రతాప్, జిల్లా నాయకులు మాలోత్ సాగర్, చుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామిలతోపాటు డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ లు కలిసి ఆవిష్కరించారు.

# ఏరువాక కేంద్రం కోసం భూ పరిశీలన

దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త



దుగ్గొండి మండలం దేశయ్యపల్లి గ్రామంలో నిరుపయోగకరంగా ఉన్నటువంటి 20 ఎకరాల భూమి ఏరువాక కేంద్రం కోసం గౌరవ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వ్యవసాయ శాస్త్రవేత్తలు, స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి పరిశీలించారు. దుగ్గొండి ప్రాంతంలోని రైతులకు వ్యవసాయం పట్ల పూర్తి అవగాహన కల్పించడం కోసం ఏరువాక కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ ఏరువాక కేంద్రంలో సైంటిస్టులువ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి రైతులకు సూచనలు సలహాలు ఇవ్వడానికి కృషి చేస్తారని తెలిపారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల కారణంగా రైతులకు వ్యవసాయంలో సమస్యలు ఏర్పడుతున్నందున వ్యవసాయ సమస్యల నివృత్తి మెలకువల కోసం ఏరువాక కేంద్రం దోహదం చేస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. ఈ ఏరువాక కేంద్రానికి భూమి అవసరమైతే ఎమ్మెల్యే సీడీఎఫ్ నిధులనుండి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు భూమ్ పెల్లి దేవేందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష, క్లస్టర్ ఇంచార్జ ఒలిగే నర్సింగరావు, తో పాటు గ్రామ సర్పంచ్ ఉత్తరేణి భాగ్యలక్ష్మి రాజబాబు, బిక్కాజిపల్లి సర్పంచ్ బండారి రమేష్ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ హింగే రామారావు, అజ్మీరా దంజ్య నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు బండారి ప్రకాష్, కాంగ్రెస్ యువజన నాయకులు సుమంత్, కాంగ్రెస్ సినీయర్ నాయకులు ముత్యాల కుమారస్వామి, నాచినపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు స్వామి, మండలంలోని సర్పంచ్ లు, రైతులు తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ వేడుకలు





చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దేశ్వర ఆలయం గ్రామదేవత బొడ్రాయి 13వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ సులోచన దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది విజయ, గంగిడి కవిత మధుసూదన్ దంపతులు గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే ఆలయ పూజారులు బిక్షమయ్య, సాయి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బోరింగ్ రిపేర్ అభినందించిన గ్రామస్తులు

నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త



గత రెండు సంవత్సరాలుగా పాడైన చేతి బోరింగు తో 9వ వార్డు ప్రజల ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను గమనించిన స్థానిక సర్పంచ్ నాగేల్లి జ్యోతి ప్రకాష్ తోపాటు ఉప సర్పంచ్ గుమ్మడి వేణులు గురువారం రిపేరు చేయించి మళ్లీ మనుగడ లోకి తీసుకురావడంతో గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిట్టల సంధ్యారాణి ప్రవీణ్, పంచాయతీ సిబ్బంది చక్రపాణి బోరింగ్ మెకానిక్ స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి చికిత్సకు ఎమ్మెల్యే కుమారుడు చేయూత

చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త

దాడీ ఘటనలో గాయపడిన చెన్నారావుపేట గ్రామ యువకుడికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు యువనేత దొంతి అవియుక్త్ రెడ్డి అండగా నిలిచారు. గత వారం రోజుల క్రితం జరిగిన దాడి ఘటనలో చెన్నారావుపేట గ్రామానికి చెందిన యువకుడు రాధారాపూ గణేష్ తలకి బలపైన గాయాలు తగిలిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే కుమారుడు వెంటనే స్పందించి తన ఖర్చుల నిమిత్తం 20,000 రూపాయలు అందించి భరోసా కల్పించారు. అలాగే మెరుగైన వైద్యం కోసం తన వంతు సహకారం ఉంటుందని చెప్పారన్నారు. కాగా ఇబ్బందులను గుర్తించి వైద్య సేవల కోసం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలి

నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పంచాయతీ కమిటీ గ్రామాభివృద్ధి కృషి చేయాలని ప్రభుత్వ గిరిజన బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ సార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఇటీవల గెలుపొందిన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించే కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ కవితా దేవి నాయక్. ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప నెహ్రు. వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి తో పాటు ఆశ్రమ పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని నూతన పంచాయతీ పాలకమండలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపకండి



నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపి ఇబ్బందులను కొని తెచ్చుకోకండి అని సురక్షితంగా ఇల్లు చేరండి అని నల్లబెల్లి పోలీసులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని రుద్రగూడెం జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టారు ఈ సందర్భంగా వాహనదారులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రమాణాల పట్ల అవగాహన కల్పించారు. స్థానిక ఏఎస్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం పట్ల అనేక ఇబ్బందులు ఎదురు కావడంతోపాటు రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. అతివేగం హానికరంగా భావిస్తూ మద్యం సేవించకుండా వాహనాన్ని నడిపి సురక్షితంగా ఇల్లు చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితోపాటు ప్రయాణికులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం



దుగ్గొండి, జనవరి 22, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిరుపేదలకు వరమని స్థానిక సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ అన్నారు. మండలంలోని మర్రిపల్లి గ్రామంలో గురువారం కుడుతాల రాజు, రంపీస రాజేశ్వర్‌రావులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు అందజేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద సీఎం రిలీఫ్‌ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుంట రాజ్‌కుమార్, వార్డు మెంబర్ గాజు శివాజీ, మాజీ ఉపసర్పంచ్ పొన్నాల ప్రతాప్‌రెడ్డి, నాయకులు ఇట్టబోయిన ఐలయ్య, గాజు చిన్న రాజయ్య, బాషబోయిన సంజీవ, పొన్నాల రాజు, గాజు రాజు, వంగ రాజేష్, శానబోయిన కొమురయ్య, అల్లాపురం ప్రదీప్, నర్సంపేట, బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి

చెన్నారావుపేట, జనవరి 22, ప్రభాతవార్త



రోజువారి విధులతో పాటు జాతీయ వైద్య ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అధికారి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని రిజిస్టర్లు రికార్డులు పరిశీలించారు సిబ్బంది వైద్య సేవలు ఎలా అందిస్తున్నారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యమన్నారు వారికి ప్రాథమికంగా వైద్య సేవలు అందించి మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రులకు పంపించాలన్నారు. అలాగే రోజువారి సేవలను ఆన్లైన్లో నమోదు చేసి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు అలాగే సమయపాలన పాటిస్తూ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, డెమో అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్దపీట

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు. గోదావరి జిలాలను ములుగులోని అన్ని ప్రాంతాలకు తరలించడానికి చర్యలు: మంత్రి సీతక్క.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలంలోని జీవాంతరావు పల్లి లో 20 లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, ఇందిరమ్మ ఇల్లు, 5 లక్షల తో నిర్మించిన హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడ, 3 కోట్ల 50 లక్షల తో నిర్మించిన పి డబ్ల్యూ డి ములుగు నుండి గణేష్ పల్లి వయా జీవాంతరావు పల్లి వరకు డబుల్ లైన్ రోడ్డు డివైడర్ సెంట్రల్ లైటింగ్ లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా కొనసాగినప్పటికీ ఒక్క రూపాయి కేటాయించక పోవడంతో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయానని, నేడు ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు.జిల్లాలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తనదని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి తెలిపారు. ములుగు నియోజకవర్గంలో సమ్మక్క సారక్క బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టు నిర్మించినప్పటికీ అప్పటి పాలకులు వారి వారి ప్రాంతాలకు గోదావరి జలాలను పోయాలని,నేడు గోదావరి జలాలను నియోజకవర్గంలోని అన్ని



ప్రాంతాలకు తరలించి రెండు పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనిలో భాగంగా మేడారంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో 143 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఏర్పాటు చేసి ములుగు మండలంలోని అన్ని ప్రాంతాలకు నీటిని తరలించే విధంగా ఆమోదం తెలుపడం జరిగిందని, రామప్ప నుండి లక్నవరం సరస్సు కు గోదావరి జిల్లాల తరలించడానికి 35 కోట్లు విడుదల అయ్యాయని అన్నారు. మేడారం చేరుకోవడానికి పర్యాటకులు ప్రస్తుతం జంగాలపల్లి మీదుగా రామప్ప చేరుకుంటున్నారని, పర్యాటకులు భక్తులు చుట్టూ తిరిగి వెళ్లకుండా ములుగు నుండి ఇదే రహదారి గుండా రామప్ప వెళ్లడానికి రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్ప సరస్సులో 13 కోట్ల రూపాయలతో ఐలాండ్ నిర్మించి శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి మేడారం మహా జాతరను పురస్కరించుకొని మహిళా సంఘాలకు చెందిన 560 మందికి ఆర్థిక సహాయం చేసి వివిధ వ్యాపారాలు కొనసాగించడానికి అవకాశం కల్పించామని, వెనుకబడిన ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని వివరించారు.నాయకుడు అనే ప్రతి వ్యక్తి గెలిచిన ఓటమి చెందిన ప్రజల మధ్య ఉండాలని అన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలో గల విద్యాశాఖ కార్యాలయంలో,జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత పట్ల ట్రాఫిక్ నియమాల గురించి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అదేవిధంగా జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఫోటో ముద్రణతో కూడిన నోట్ బుక్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణా శాఖ అధికారులు బారాగాడి శ్రీనివాస్, వై వినోద్ రెడ్డి ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మేడారానికి హెలికాప్టర్ రైడ్ సిద్ధం

**హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్న మంత్రి సీతక్క.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.గతంలో కాలినడక నుండి కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధమవుతున్నారని అన్నారు.గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని హెలికాప్టర్ రైడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండకు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని, అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి 4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని వివరించారు. గతంలో మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం 251 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. నేటి నుండి ఈ నెల 31 వరకు హెలికాప్టర్ సేవలు కొనసాగుతాయని తెలిపారు. థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది.బుకింగ్ వివరాలు: ఫోన్: 9676320139, 8530004309, 7660939509 వెబ్సైట్: www.helitaxii.coఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## నేడే మెగా పేరెంట్స్ మీటింగ్

**ప్రభాత వార్త వాజేడు**

ఇంటర్మీడియట్ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య గారి ఆదేశాల మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే మెగా పేరెంట్స్ మీటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు జరిగినట్టు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కె .విజయ్ కుమార్ తెలియజేశారు, రానున్న ప్రయోగ మరియు వార్షిక పరీక్షల దృష్ట్యా కళాశాల విద్యార్థుల హాజరు శాతం మరియు గడిచిన పరీక్షల్లో సాధించిన ఫలితాలు రానున్న పరీక్షల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఈ సమావేశంలో చర్చించనున్నట్లు ఆయన తెలియజేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులందరూ విధిగా హాజరుకావాలని ఆయన ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.




## మేడారం జాతరకు రూ.165 కోట్లతో రహదారుల నిర్మాణం, పటిష్టత

**1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ గిరిజన జాతర ప్రారంభానికి మరో ఐదు రోజులు మాత్రమే ఉండడంతో ఇప్పటికే మేడారానికి ప్రతీ రోజూ లక్షలాది మంది భక్తులు ముందస్తు మొక్కులకై తరలి వస్తున్నారు. కేవలం, జాతర జరిగే జనవరి 28 వతేదీ నుండి 31 తేదీ మధ్యలోనే దాదాపు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, మేడారానికి వచ్చే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, రోడ్లు, భవనాల శాఖ నిర్వహణలో ఉండే రహదారులతో పాటు పంచాయితీ రాజ్ శాఖ ద్వారా నిర్వహించే రహదారులన్నింటిని పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసింది. వివిధ శాఖల క్రింద మేడారానికి దారితీసే 39 ప్రధాన రహదారులు ఉన్నాయి.ఇవే కాకుండా, మరో 10 రోడ్లను, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు.జాతీయ రహదారులకు చెందిన 8 రహదారుల పటిష్టత, మరమ్మతు, నూతన బ్రిడ్జిల నిర్మాణాన్ని 360 లక్షలతో చేపట్టి పూర్తి చేశారు. వీటిలో, ప్రధానంగా, కటాక్షపూర్, మల్లంపల్లి లవద్ద నూతన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. రోడ్లు, భవనాల శాఖ ద్వారా దాదాపు 102 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణం, పటిష్ట, ఇతర సివిల్ పనులు రికార్డు సమయంలో పూర్తిచేశారు. ఈ శాఖ క్రింద ఉన్న పస్రా నుండి భూపాల పల్లి వరకు 33 కిలోమీటర్లు, తాడ్వాయి నుండి నార్లాపూర్ వరకు 20 కిలోమీటర్లు, చిన్నబోయినపల్లి నుండి ఊరట్టం వరకు 23 కి.మీ. రహదారుల పటిష్టత, రీకార్పెటింగ్ చేపట్టారు. వీటితోపాటు, చిలకల గట్టు సమ్మక్క మార్గం నుండి గద్దెల వరకు, సమ్మక్క టెంపుల్ వద్ద, పోలీస్ క్యాంపు ల వద్ద బారికేడింగ్ ఏర్పాట్లు చేశారు. పోలీస్ క్యాంపు వద్ద హెలీపాడ్స్ నిర్మాణం, మరమత్తులు చేపట్టడం జరిగింది.పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 52 .21 కోట్ల వ్యయంతో 84 పనులు చేపట్టడం జరిగింది. ఇదేకాకుండా, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 8.08 కోట్ల వ్యయంతో 3 కొత్త భవనాల నిర్మాణం, 29 ప్రస్తుత భవనాల మరమత్తులు, 5 కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులను చేపట్టి పూర్తి చేశారు. 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం.మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులతో పాటు భారీ సంఖ్యలో ప్రయివేటు వాహనాలలో భక్తులు వస్తారు. లక్షల సంఖ్యలో వచ్చే ఈ వాహనాల పార్కింగ్ కు ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధానంగా. 43 ప్రాంతాల్లో 1418 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయాలను కల్పించారు. వీటిలో, అటవీ శాఖకు చెందిన 15 ప్రాంతాలలో 235 ఎకరాల్లో, ట్రైబల్ వెల్ఫేర్, పట్టా భూములకు చెందిన 24 ప్రాంతాల్లో 1164 ఎకరాల్లో, ప్రభుత్వ భూములకు చెందిన 3 ప్రాంతాల్లో 19 ఎకరాల్లో పార్కింగ్ సదుపాయంతో పాటు ఇక్కడ ఉండే భక్తులు, డ్రైవర్లకు తాగునీటి సౌకర్యం,టాయిలెట్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## నూతన ఈద్గా ప్లాట్ ఫామ్ నిర్మాణం

**మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**. ములుగు జిల్లా కేంద్రంలోని ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ వారికి నూతనంగా నిర్మించిన ఈద్గా ప్లాట్ ఫామ్ సుమారు 15 లక్షల రూపాయలతో మంత్రి సీతక్క నిర్మాణాన్ని ప్రారంబించారు. ముస్లిం మైనారిటీ వారి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను చేస్తున్నామని రాబోయే రోజుల్లో మైనారిటీ వారికోసం మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ప్రజా ప్రతినిధులు, మైనార్టీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు వార్తలు సరికాదు

**మార్క్స్ సెంటర్ లో అవకతవకలు దీనిపై విచారణ జరపాలి.**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి.**

**మంగపేట జనవరి22, ప్రభాతవార్త.** ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరిగాయని ఒక పత్రికలో రావడంతో దీనిపై అధికారులు విచారణ జరిపించాలని పార్టీని బదనాం చేసే విధంగా రాస్తే సహించేది లేదని వారిపైనా చర్యలు తీసుకోవాలని మంగపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సంబంధిత అధికారులు కూడా విచారణ చేయాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు మంగపేట మండల యస్ ఐకి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నీ విచారణ జరపాల్సింది కోరిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని పత్రిక లలో బోర్ నర్సాపురం గ్రామ మార్క్స్ సెంటర్ ను మైల మమతా రెడ్డి, భర్త జయరామ్ రెడ్డి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రూపాయలు 40 లక్షలు అంటే సుమారుగా ఐదు లారీ ల ధాన్యం ను అక్రమంగా ట్రక్ షిట్ రాసి అవకతవకలు చేశారు అనే శీర్షిక తో వచ్చిన కథనం పైన అధికారులచే



విచారణ జరిపి తప్పుడు వార్తలు రాసిన ఆ యొక్క పత్రిక యాజమాన్యం పైన తగు చర్యలు తీసుకోవాలి అని మంగపేట యస్ ఐకి అదేవిధంగా అగ్రికల్చర్ ఆఫీసర్ కి పిర్యాదు చేసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయరామ్ రెడ్డి ఈకార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, సీనియర్ నాయకులు గంగినేని శేషగిరి తదితరులు పాల్గొన్నారు..

# స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళ స్వయం సహాయక సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని మహిళలకు వడ్డీలేని రుణాలు చెక్కులు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎంం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మహిళా సంఘాలకు వడ్డీ రుణాలను అందిస్తున్నామని రాష్ట్రంలోని మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు పని చేసుకునే మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాల వల్ల మహిళామణులు ఎంతో ఆనందంగా ఉన్నారని ప్రతి ఒక్కరూ మహిళా సంఘాల్లో చేరాలని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మున్సిపాలిటీ కమిషనర్ జనగాం సంపత్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, మహిళా సంఘాల నాయకులు మహిళలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం

**మంగపేట జనవరి22, ప్రభాతవార్త.**

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ సమతా సబ్ కమిటీ కో కన్వినర్ ఎంపెల్లి అనిత ఆధ్వర్యంలో జిల్లా లోని అన్నీ హై స్కూల్ లలో బాలికల అభివృద్ధి,వారు ఎదుర్కొనే సమస్యలు, జీవిత నైపుణ్యాలు సాధించడానికి సైకోలెజిస్ట్ లేదా మోటివేషనల్ స్పీకర్ లచే అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నాది. అందులో భాగంగా కెజీబివి మంగపేట పాఠశాల లో గురువారం ప్రముఖ సైకాలజిస్ట్ మేకల లింగరాజు హైదరాబాద్ గారిచే మోటివేషన్ క్లాస్ ఇవ్వబడినింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు జీవితం పట్లఅవగాహన కల్గి ఉన్నత లక్షాలు సాదించాలి అని పేర్కొన్నారు అలాగే అమ్మాయిలు చిన్నతనంలో పెళ్లిళ్లు చేసుకోకుండా,ప్రేమల జోలికి పోకుండా, తల్లితండ్రుల గౌరవం నిలబెట్టాలని కోరారు.అనంతరం లింగరాజుని శాలువా తో సమతా సబ్ కమిటీ మరియు



ఉపాధ్యాయులు సన్మానించారు ఈ కార్యక్రమం లో జెవివి మహిళా సమతా విభాగం కన్వినర్ ఎంపెల్లి అనిత జెవి వి నాయకులు గడ్డం శ్రీనివాస్ కెజిబివి ఇంచార్జి ప్రిన్సిపాల్ శృతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్రికలపై బురద జల్లడం సరికాదు

**మంగపేట జనవరి 22, ప్రభాతవార్త.**



తప్పుడు పనులకు పాల్పాడే వారి విషయంపై వార్తలు ప్రచురిస్తే పాత్రికేయులకై, పత్రికా యాజమాన్యంపై బురద జల్లడం సరికాదని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిర్భయంగా, నికార్సైన వార్తలు ప్రచురిస్తే అధికార పార్టీ అండతో పాత్రికేయులపై కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం ప్రతి పౌరుడికి భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కు ఉంటుందని కానీ కొందరు అధికార అహంకారంతో ఇతరుల హక్కులని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వంకి ప్రజలకి వారదిగా ఉంటూ నిత్యం వాస్తవాలు ప్రచురించే పాత్రికేయులపైనే తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదని అన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బోర్ నరసాపురం సెంటర్ పై తగు విచారణ జరిపి తప్పు చేసిన వారు ఎవ్వరైనా వారిపై తగు చర్యలు తీసుకొని అన్యాయం గా అమ్ముకున్న ధాన్యం డబ్బులను రికవరీ చేయాలని అన్నారు.

# మండలములోని పలు గ్రామాల్లో పర్యటించిన రాష్ట్ర నాయకులు.

**మంగపేట జనవరి22, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంజా సూర్య పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. మండలంలోని తిమ్మంపేట గ్రామములో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య తండ్రి దశదిన కర్మలకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే విదంగా కొత్త మల్లూరు గ్రామానికి చెందిన చిరుకూరి నరేష్ మరణించగా వారి దశడిన కర్మలకు హాజరై శ్రాద్ధాంజలి ఘటించారు. నీలాద్రిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టి కార్యకర్త సామా లక్ష్మి మరణించగా మృత దేహానికి నివాళు లార్పించారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన రవి గుప్త తల్లి సంవత్సరిక కార్యక్రమానికి హాజరయ్యి కుటుంబాన్ని పరామర్శించారు. తిమ్మంపేట గ్రామానికి చెందిన లొట్టి నాగయ్య, బొంబోతుల సమ్మక్క మరణించగా వారి కుటంబాలని పరామర్శించారు. కార్యక్రమములో మండల అధ్యక్షులు జయరామ్ రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# పసర నాగారం ఎర్రగుంట దారిలో వీధిలైట్ల నిర్మాణం

**పసర ఉప సర్పంచ్ సప్పిడి సంజన**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర నాగారం గ్రామపంచాయతీ ఎర్రగుంట దారిలో నూతనంగా వీధిలైట్లను ఉప సర్పంచ్ సప్పిడి సంజన ఆధ్వర్యంలో 8వ వార్డులో గురు వారం వేయడం వేయడం జరిగింది. ప్రజలు నివసిస్తున్న ప్రదేశంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కల్పించాలన్నదే నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం లక్ష్యమని సంజన అన్నారు. క్రమక్రమంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని సంజన పేర్కొన్నారు. ఎర్రగుంట ప్రాంతంలో గత రెండు సంవత్సరాలుగా వీధిలైట్లు లేక చీకటిలోనే ఉన్నారు. ఉపసర్పంచ్ సంజన నూతన వీధిలైట్ల నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగింది. ఎర్రకుంట ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు సంజనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి ఒక్కరు బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:**



ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. గురువారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యర్యంలో"చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్"ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా మహేందర్ ,స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు.బాల్య వివాహ నిషేధిత చట్టం గురించి, పోక్సో చట్టం గురించి,విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. అలాగే బాల్య వివాహం చేస్తే నేరమని,ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన సమాచారం ఇవ్వాలని అదేవిదంగా ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు టీ. ప్రభాకర్, ఉపాధ్యాయులు బి. అనిత, టీ. రవి, వి. కిరణ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నో హెల్మెట్ నో పెట్రోల్ పై అవగాహన

**హెల్మెట్ తోనే ప్రాణరక్షణ: ఎస్ ఐ**

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 22** రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎప్పుడు ఎటువంటి సమయంలో ఎలాంటి ప్రమాదాలకు గురవుతాము ఊహించలేము కాబట్టి హెల్మెట్ తోనే సురక్షితమైన ప్రయాణం ఉంటుందని నార్కెట్పల్లి ఎస్సై పందిరి విష్ణుమూర్తి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు"నో హెల్మెట్ – నో పెట్రోల్" అవగాహన కార్యక్రమంలో భాగంగా, నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ పెట్రోల్ బంకుల వద్ద నార్కెట్పల్లి ఎస్సై పందిరి విష్ణుమూర్తి,పోలీసు సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వచ్చే ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని, హెల్మెట్ తీసుకువచ్చిన తర్వాత మాత్రమే పెట్రోల్ ఇవ్వాలని పెట్రోల్ బంకు యజమానులు మరియు సిబ్బందికి స్పష్టంగా సూచించారు. అదేవిధంగా ప్రజలకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే రోడ్డు భద్రతపై తగిన అవగాహన కల్పించారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

**జనవరి 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

గురువారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో వార్తాపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, సమాజానికి నిజాన్ని నిర్భయంగా తెలియజేస్తూ, వార్తలను అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్న వార్త దినపత్రిక కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో కీలక భూమి పోషిస్తూ ప్రజలందరి సమస్యలను వెలుగులోకి తెస్తున్న వార్త పత్రిక మరింత



అభివృద్ధి చెందాలని అన్నారు. ముఖ్యంగా ఆర్టీసీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం అమలు తీరును నూటికి నూరు శాతం మహాలక్ష్మి పథకం అమలు జరుగుతుందని వార్తా పత్రిక ద్వారా తెలియజేస్తున్న రిపోర్టర్లకు, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ , ఈ ఈ రవీంద్రనాథ్ సింగ్, పిఓ డి. సైదులు, ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, రాజిరెడ్డి, ప్రకాష్, విజయ్ కుమార్ లతోపాటు హనుమకొండ వార్త చీఫ్ బ్యూరో చెరుకు వేణు ప్రసాద్, వార్త హన్మకొండ టౌన్ రిపోర్టర్ ఎం ఎస్ రావు, వార్త దామెర రిపోర్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# బకాయిలు చెల్లించాలంటూ బస్ భవన్ వద్ద బైఠాయించిన ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు

## వేలాది మందితో బస్ భవన్‌ను ముట్టడి

## స్పందించిన ఆర్టీసీ ఎండి వై. నాగిరెడ్డి

**జనవరి 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు బుధవారం బస్సు భవన్ ను ముట్టడించి సుమారు మూడు గంటలపాటు బైఠాయించినట్లు విశ్రాంత ఉద్యోగుల సారధ్య కమిటీ నాయకులు ప్రభాతవార్తకు తెలియజేశారు. దీర్ఘకాలంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలంటూ అనేక పర్యాయాలు మెమోరా డం లు సమర్పించినను ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో బుధవారం తప్పనిసరి పరిస్థితిలో బస్ భవన్ ను ముట్టించి బైఠాయించి తమ యొక్క నిరసన తెలియజేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది విశ్రాంత ఉద్యోగులు స్వచ్ఛందంగా బస్సు భవన్ ముట్టడించి బైఠాయించారు. ఒక్కొక్క కార్మికుడు సుమారు 30 నుంచి 40 సంవత్సరాలు కష్టపడి పని చేసినప్పటికీ రావలసిన బకాలు ఇవ్వకపోవడంతో విశ్రాంత ఉద్యోగులు బుధవారం బస్సు భవన్ వద్ద బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. వెంటనే స్పందించిన వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి విశ్రాంత ఉద్యోగులను చర్చలకు పిలిచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వారి డిమాండ్లను పరిశీలించగా 1) రిటైర్ అయిన ఉద్యోగులందరికీ రావలసిన ఆర్పిఎస్ ఏరియర్స్ 2017 చెల్లించాలని, 2) ఏప్రిల్ 17 నుండి ఏప్రిల్ 24 వరకు రావలసిన గ్రాడ్యుటి మరియు లీవ్ ఎన్క్యాష్మెంట్ డబ్బులు వెంటనే చెల్లించాలని 3) బకాయిలు ఉన్న టెర్మినల్ లీవ్ ఎన్క్యాష్మెంట్ డబ్బులు డిసెంబర్ 25 వరకు రిటైర్ అయిన వారందరికీ బకాయిలు వెంటనే చెల్లించాలని, 2013, 2017 జీతభత్యాలు సవరణ వివరాలు పిఎఫ్ కమిషనర్ కి పంపించి, తిరస్కారణకు గురి అయిన పిఎఫ్ పత్రాలను పెన్షన్ పత్రాలను సరి చేయించాలని, మరియు డీడీలు చెల్లించిన అందరికీ హయ్యర్ పెన్షన్ శాంక్షన్ చేయాలి తదితర అనేక అంశాలతో బుధవారం ఆర్టిసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి కొంత టైం కావాలని అనడంతో ఇప్పటికే అనేక సంవత్సరాలు వేచి ఉన్నామని చాలా ఆలస్యమైందని విశ్రాంత ఉద్యోగుల సారధ్య కమిటీ తెలియజేయడంతో మార్చి 30లోపు సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇవ్వడంతో బస్ భవన్ నుండి బయట రావడం జరిగింది అని అన్నారు. బస్ భవన్ ముట్టడి కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6000 మంది విశ్రాంత ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సారధ్య కమిటీ నాయకులు పి. చంద్రారెడ్డి, పట్టాభి లక్ష్మయ్య, రంగారావు, వెంగళ కనకయ్య, కట్ట ప్రకాష్, ఎండి హమీద్ అలీ, ఎం. చిన్నయ్య, సత్యపాల్ , నజీరుద్దీన్, ఎం ఎస్ రావు, మల్లేష్, పి. మనోహర్, లతోపాటు రిటైర్డ్ ఆర్ ఎం రాజేంద్రప్రసాద్, డివియం రాములు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద,భద్రతపై మడికొండ పోలీసుల విస్తృత అవగాహన

**కాజిపేట్ జనవరి22(ప్రభాతవార్త)**



కాజిపేట్ మండల్ మడికొండలోని విశాల్ మెగా మార్ట్‌లో మడికొంఇన్స్పెక్టర్, పుల్యాల. కిషన్, ఆధ్వర్యంలో, ఎస్సై, పి. రాజ్ కుమార్, ఎస్సై, జె. రాజబాబు అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 150 మంది విశాల్ మెగా మార్ట్ సిబ్బంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో, మడికొండ, ఇన్స్పెక్టర్, పుల్యాల. కిషన్ మాట్లాడుతూ, ప్రజల భద్రతపై రోడ్డు కార్యక్రమం ఆలోచించి డ్రైవ్ చేయండి, సజీవంగా, ఉండండి, భద్రత కోసం డ్రైవ్ చేయండి. సాధారణ వేగం ప్రతి అవసరాన్ని తీరుస్తుంది. ట్రాఫిక్ నియమాలను పాటించండి, మీ భవిష్యత్తునుకాపాడుకోండి. ద్విచక్ర, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు, నడపకూడదని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. అలాగే రాష్ డ్రైవింగ్‌కు పాల్పడితే ప్రమాదాలు తప్పవనిహెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని, రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని విశాల్ మెగా మార్ట్‌లో పనిచేస్తున్న వారికి మడికొండ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ కార్మికులకు 2021, 2025 వేతన సవరణ చేయాలని డిమాండ్

**జనవరి 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

2021, 2025 వేతన సవరణ వెంటనే చేయాలంటూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రీజియన్ లోని తొమ్మిది డిపోలలో కార్మికులు ఎర్రబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని , ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాస్తున్న 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని, కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులర్ ప్రాతిపదికన కండక్టర్ రిక్రూట్మెంట్ చేయాలని, పెంచిన పని భారాన్ని తగ్గించాలని, 2017 వేతన బకాయిలను చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం స్టాఫ్ !! వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం డిమాండ్ డే" ఎర్ర బ్యాడ్జీలు ధరించి రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపాలలో తమ నిరసన తెలియజేస్తూ విధులకు హాజరయ్యారు.



# వంగర పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**భీమదేవరపల్లి: జనవరి 22 (ప్రభాత వార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం వంగర పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వంగర ఎస్సై దివ్య మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ఆడపిల్లలు సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని ముఖ్యంగా చదువుపై దృష్టి పెట్టాలని సైబర్ మోసాల బారిన పడవద్దని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. డయల్ హండ్రెడ్ షీ టీమ్స్, బాల్యవివాహాలు, ర్యాగింగ్ యూత్ తదితర అంశాలను విద్యార్థులకు తెలుపడం జరిగింది. విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పిన మాటలు వినాలని సైబర్ మోసాలకు పట్ల గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి తెలియపరచాలని పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళాబృందం ఆలపించిన పాటలను విద్యార్థుల ప్రతి ఒక్కరి మనసును ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ,అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది , కలాబృందం ఇన్చార్జి నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి దర్శించుకున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**భీమదేవరపల్లి: జనవరి 22 (ప్రభాత వార్త)**



శ్రీ వీరభద్ర స్వామి ని దర్శించుకున్న మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి కుటుంబ సమేతంతో దర్శించుకున్నాడు. అర్చకులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి కి స్వాగతం పలికి స్వామివారికి కోడె, కోరా మీసం, గుమ్మడికాయ తో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ప్రసాదం వితరణ చేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కొత్తకొండ గ్రామ సర్పంచ్ రమా రమేష్, పృధ్వీరాజ్ గౌడ్, పెద్దిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మడికొండ సెంటర్లో లారీ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**జనవరి 22, ప్రభాతవార్త, కాజీపేట :**

మడికొండ సెంటర్ జిఎం ఎంటర్ప్రైజెస్ ముందు హైదరాబాద్ రూట్ లో మెయిన్ రోడ్డుపై సుమారు 40 సంవత్సరముల వయసు గల గుర్తుతెలియని మగ వ్యక్తి గురువారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో లారీ ఢీకొట్టగా తలపగిలి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. డెడ్ బాడీని ఎంజీఎంహెచ్ వరంగల్ మార్చురీకి తరలించడం జరుగుతుంది. ఇతని వివరములు తెలియనందున పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఇతడు వేరే రాష్ట్రానికి చెందిన లేబర్గా కనిపించుచున్నది అని స్థానికులు తెలియజేశారు.

# టెండర్ పూర్తియైన పనులను ప్రారంభించండి

## అధికారుల తో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

## నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ సిటి జనవరి22 ప్రభాతవార్త



టెండర్ ప్రక్రియ పూర్తయిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కౌన్సిల్ ఆమోదం పొందిన వివిధ అభివృద్ధి పనులకు టెండర్ పిలవాలని, టెండర్ ప్రక్రియ పూర్తయిన పనుల అగ్రిమెంట్లను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చూడాలని అన్నారు. గతంలో రీ కాల్ అయి టెండర్ కానీ పనులను, రీ కాల్ చేసేలా చూడాలని మేయర్ అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ లు రవికుమార్, సంతోష్ బాబు, మహేందర్, మాధవి లత, డిఈ లు ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

గీసుగొండ జనవరి 2 2 ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న విలేకరులందరికి, వారి మండలాల్లో, కేంద్రాల్లో అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా, ఇంటి స్థలాలు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎస్సీ /ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ !! మానిటరింగ్ కమిటీ మెంబర్ వరంగల్ జిల్లా ఖినమిండ్ల చిన్నస్వామిఖి అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో, మాట్లాడుతూ, ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రభుత్వ కార్యక్రమాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు, ప్రజల సమస్యలను, ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు చేరవేస్తూ నిబద్ధతతో పనిచేస్తూ నిరంతరం వార్తలను అందిస్తున్న పత్రిక విలేకరులందరికీ ఇంటి స్థలాలతో పాటు ,ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గీసుగొండ మండలంలో వర్కింగ్ జర్నలిస్టులను గుర్తించి వారికి అక్రిడేషన్ కార్డులు ,ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి స్థానిక శాసనసభ్యులు, మండల ఎమ్మార్వోలు చొరవ చూపాలని విలేకరులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## కోతులను వెళ్లగొట్టడానికి చింపాంజీ వేషాలు

### వానరాల నుండి రక్షించడానికి మానవాలి కష్టాలు

### వినూత్నంగా ఆలోచించిన నూతన సర్పంచ్ సాంబయ్య

వర్ధన్నపేట/వరంగల్ జనవరి 22 ప్రభాతవార్త



కోతుల నుండి మనిషి పుట్టిన విషయం దేవుడెరుగు అదే కోతుల నుండి రక్షి ంచుకోవడానికి మనుషులు చింపాంజీ వేషాలతో పాటు రకరకాల వేషాలు వేయాల్సి వస్తుంది. గురువారం కోతుల బెడదనుండి ప్రజలను విముక్తులను చేయాలని వరంగల్:వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ సర్పంచ్ సాంబయ్య వినూత్నంగా ఆలోచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో నుండి కోతులను తరిమేసేందుకు ఆన్లైన్ లో చింపాంజీ వేషం కల్గిన రెండు సూట్స్ ని కొనుగోలు చేసాడు. గ్రామపంచాయతీ సిబ్బంది ఆ వేషధారణ ధరించి గ్రామంలో ఉదయమే గల్లీ గల్లీ తిరుగుతూ కస్తూర్బా గాంధీ పాఠశాల, ప్రభుత్వ హై స్కూల్ ప్రధాన కూడలల్లో గుంపులుగా ఉన్న కోతులను తరిమికొట్టడంలో పై సాధించాడు. గ్రామస్తులంతా సర్పంచ్ సాంబయ్య చేసిన పనికి సంభ్రమాచర్యాలకు లోనై మొత్తానికి మెచ్చుకున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నెలబెట్టుకున్నాడని ముక్తకంఠంతో ప్రశంసించారు. వార్డ్ సభ్యులు చీపురు వెంకటస్వామి, తుల్లా శ్రీకాంత్, బాషబోయిన ప్రవీణ్, జోగుల అనూష సంపత్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్పు" రెండవ దఫా" పోటీలు నాలుగు క్లస్టర్లలో ప్రారంభం

గీసుగొండ జనవరి 22 ప్రభాతవార్త.



గీసుగొండ మండల సీఎం కప్పుఖి సెకండ్ ఎడిషన్ఖి పోటీలు ఈరోజు నాలుగు క్లస్టర్లలో 1 గీసుగొండ జడ్పీహెచ్ఎస్ 2 ధర్మారం3 ఎల్కుర్తి హవేలి 4 కొమ్మాలలో నిర్వహించబడ్డాయి . గీసుగొండలో ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభ వెలికి తీయడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ,యువకులు అందరూ ఎక్కువగా పాల్గొని ఈ సీఎం కప్పును విజయవంతం చేయాలని కోరారు. పాఠశాల అవసరము కొరకు 24 గం : నా తలుపులు తెరిచే ఉంటాయి. కాబట్టి ఏ అవసరం ఉన్నా నన్ను సంప్రదిస్తే తప్పనిసరిగా సహాయం చేస్తానన్నారు. పాఠశాలకు నీటి వసతి కొరకు ఖిబోర్ ఖిను ఒకటి ,రెండు రోజులలో వేయిస్తానని, గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు ప్రైజులు ఇస్తానని తెలియపరిచారు .ఈ కార్యక్రమంలో వాలీబాల్ క్రీడా ప్రారంభోత్సవం కూడా చేశారు .ఈ కార్యక్రమంలోఖి ఖిఎం ఈ ఓఖి రవీందర్. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నమ్రత , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామ ఉపసర్పంచ్ ,సెక్రెటరీ , ఏపీసీ చైర్మన్ ,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ధర్మారంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య క్రీడలను ప్రారంభించారు .పిడి హేమలత అధ్యక్షతన నిర్వహించారు . ఎల్కుర్తి హవేలీ పాఠశాలలో గ్రామ సర్పంచ్ జన్ను దివ్యభారతి పాల్గొని కబడ్డీ ఆటను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నల్ల సురేష్ ,మాజీ మండల అధ్యక్షురాలు సౌజన్య , జెడ్ పి హెచ్ఎస్ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గేమ్స్ ఇంచార్జ్ పీడీ రాజు పాల్గొన్నారు . జడ్పీహెచ్ఎస్ కొమ్మాలలో ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన క్రీడలను నిర్వహించారు.

## బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

వరంగల్ సిటి జనవరి22 ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను రంగశాయిపేట యూత్ ఫోర్స్ (ఆర్ వై ఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల వేడుకలలో భాగంగా మొదటిరోజు గురువారం భక్తి శ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాగి బిందలతో తమ ఇంటినుండి నీరు తెచ్చి బొడ్రాయి విగ్రహాలకు జలాభిషేకం చేసి మొక్కులు చెల్లించారు. గ్రామ వేద పండితులు వెలిదే నరసింహ మూర్తి, ప్రభాకర్ శర్మ, భార్గవ్ శర్మ, ప్రదీప్ శాస్త్రి ల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు కొనసాగాయి. అనంతరం ఆర్ వై ఎఫ్ బాధ్యులు మాట్లాడారు. బొడ్రాయి గ్రామానికి కాపలాదేవతగా భావిస్తారని, ప్రతి ఏటా వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శెంకేశి శంకర్ రావు, భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు.




## ఓరుగల్లు రాతి కోటకు మరమ్మత్తులు

వరంగల్ సిటి జనవరి22 ప్రభాతవార్త



కేంద్ర పురావస్తు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకొని మొంథా తుఫాన్ తో కూలిన రాతికోట బండరాళ్ల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. గత ఏడాది అక్టోబర్ లో మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్ జిల్లా అతలాకుతలమైన విషయం తెలిసిందే. భారీ వర్షాల కారణంగా చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఓరుగల్లు కోటలోని రాతికోట పశ్చిమ ద్వారం పై భారీ బండరాళ్లు కింద పడటం కలకలం రేపింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పడం ఊరట కలిగించిన విషయం. తుఫాన్ దాటికి దెబ్బతిన్న ఓరుగల్లు కోట వారసత్వాన్ని కాపాడేందుకు కేంద్ర పురావస్తు శాఖ(ఎఎస్ఐ) ముందుకొచ్చి ప్రత్యేక చర్యలు చేపట్టింది. పశ్చిమ ద్వారంపై కూలిపోయిన భారీ బండరాళ్లను తిరిగి యథా స్థానంలో అమర్చేందుకు గురువారం అధికారికంగా పనులకు శ్రీకారం చుట్టారు. చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం కలగకుండా అత్యంత నిపుణుల ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. బండరాళ్లను పైకి లిఫ్ట్ చేసి పాత స్థానంలో చేర్చేందుకు భారీ యంత్రాలను వినియోగించనున్నారు. పనుల సందర్భంగా సందర్శకులు, స్థానికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా భారీ కేడ్లను ఏర్పాటు చేసి భద్రతా చర్యలు తీసుకున్నారు. శతాబ్దాల చరిత్రను తనలో దాచుకున్న ఓరుగల్లు కోటను రాబోయే తరాలకు అక్షున్నంగా అందించాలనే లక్ష ్యంతో కేంద్రం తీసుకున్న ఈ చర్యలపై ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## గీసుగొండలో గంజాయి విక్రయ యత్నం భగ్నం

గీసుగొండ జనవరి 22 ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలో గంజాయి విక్రయానికి పాల్పడుతున్న నేరస్తులను పోలీసులు అరెస్టు చేశారు. గీసుగొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. కుమార్ తన సిబ్బందితో కలిసి గురువారం మధ్యాహ్నం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో స్తంబంపల్లి ఖిపీఎస్ హైస్కూల్ ఖిజంక్షన్ వద్ద అనుమానాస్పదంగా కవర్లు పట్టుకుని ఉన్న నలుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వారిలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి మొత్తం 242 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. మరో నిందితుడు కిరణ్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన వారిని శశాంత్ గౌరి కిశోర్ !! శశాంత్, షేక్ మోసిన్, కోయల సందీప్‌గా గుర్తించారు. వీరిలో శశాంత్‌పై గతంలో గంజాయి, దొంగతనం కేసులు ఉన్నట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని పంచుల సమక్షంలో నమోదు చేసి, నిందితులను గీసుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో గీసుగొండ సీఐ డి. విశ్వేశ్వర్ మాట్లాడుతూ, నిందితులను కుమార్ ఎస్సై అరెస్టు చేసి, మత్తు, మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# హత్యకేసులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఆస్తి తగాదాలో తన ఇద్దరు కుమారులతో కలిసి భర్తను రోకలిబండతో కొట్టి అతి దారుణంగా హత్యచేసిన భార్యతో పాటు ఇద్దరు కుమారులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ సంఘటనకు సంబంధించి పాలకుర్తి సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. జూన్ 9, 2017 రోజున మొండ్రాయి గ్రామానికి చెందిన మృతుడు బూర్గుల ప్రభాకర్ (58), నిందితురాలైన భార్య అయిన బూర్గుల పూలమ్మతో పెళ్ళిచేసుకొని కొన్ని సంవత్సరాల అనంతరం మృతుడికి భార్యతో మనస్పర్ధలు రావడంతో దంపతులిద్దరు గత 13సంవత్సరాలు వేరుగా వుంటున్నారని, పెద్ద మనుషుల సమక్షంలో మృతుడు భార్యతో తిరిగి జీవిస్తున్న సమయంలో మృతుడు కుమార్తె పెళ్ళి, ఆస్తి విషయంలో తరుచుగా మరోమారు ఇరువురుకి గొడవలు జరిగేవని, దీనితో నిందితురాలు తన ఇద్దరు కుమారులైన భూర్గుల మురళి, భూర్గుల శ్రీకాంత్‌లతో కలసి జూన్ 9, 2017 రోజున మృతుడితో గొడవ పడటంతో నిందితులు ముగ్గురు కలసి మృతుడు భూర్గుల ప్రభాకర్‌ను రోకలి బండతో కొట్టి అతి దారుణం హత్య చేశారన్నారు. మృతుడి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న కొడకండ్ల పోలీసులు అప్పటి పాలకుర్తి సిఐ కరుణాసాగర్‌రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ దర్యాప్తు చేపట్టిన సరైన సాక్ష్యాధారాలతో ముగ్గురు నిందితులపై ఛార్జిషీట్ సమర్పించడంతో ప్రస్తుత సీఐ పాలకుర్తి వి.జానకిరామ్‌రెడ్డి, ప్రస్తుత కొడకండ్ల ఎస్ఐ సిహెచ్.రాజు, కోర్టు కానిస్టేబుల్ నరేష్‌లు సాక్షులను కోర్టు హాజర్ పర్చడంతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిశ్చంద్రప్రసాద్ బాధితుల తరఫున వాదనలు వినిపించగా, గురువారం జనగామ జిల్లా జడ్జి బి. ప్రతిమ ముగ్గురు నిందితులకి జీవిత ఖైదు తోపాటు వేయి రూపాయలు జరిమానా విధిస్తూ తుది తీర్పు విలువరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ సిబ్బందిని అభినందించారు.

# సంక్షేమ పథకాల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

### -ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**బచ్చన్నపేట, జనవరి 22 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, సంక్షేమ పథకాల అమలులో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో కీ.శే.మల్లవరం రమేష్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి సుమారు 2 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన ఉచిత మంచినీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గ్రామసర్పంచ్ నూకల కల్పనరాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఎన్నికలముందు ఆరుగ్యారంటీల పేరుతో ఆకాశమేహద్దుగా హామీలు గుప్పించిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక ప్రజలను నమ్మించి వంచించిందని మండిపడ్డారు.





పేదలకుఇచ్చే రేషన్‌కార్డుల నుండి రైతులకు ఇచ్చేభరోసా వరకు ప్రతీవిషయంలోనూ ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ప్రతీఒక్క వర్గాన్ని మోసం చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. అంతకుముందు, గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. మనిషి జీవనానికి సాగునీరు, మంచినీరు ఎంతో కీలకమని, తండ్రి జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిడుగు పిడుగు మహేష్, వార్డు సభ్యులు రాజిరెడ్డి, లోకేష్, భార్గవి, శ్రీకాంత్, మండలపార్టీ అధ్యక్షుడు బోడిగం చంద్రారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ఫిరోజ్, రవికుమార్ మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, పూర్ణచందర్, బాల్‌రెడ్డి, ముసిని రాజుగౌడ్, అజీం, మురళి, పరశురాములు, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**చిల్పూర్, జనవరి 22 ప్రభాతవార్త :**

జాతరకువచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, జాతర కమిటీ చైర్మన్లు, స్థానిక సర్పంచులు సమన్వయంతో పనిచేసి సమ్మక్క సారలమ్మ జాతరలను విజయవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. నియోజకవర్గ పరిధిలో జరిగే మినీ సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతాలు చిల్పూర్ మండలంలోని కొండాపూర్, శ్రీపతిపల్లి, లింగంపల్లి, గార్లగడ్డ తండా, ఫతేపూర్, చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్ మండలం లోని జిట్టేగూడెం, తాటికొండ, ఇప్పగూడెంలలో జరిగే ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంబంధితశాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర ప్రాంతాలలో ఫార్మేషన్ రోడ్లు, గద్దెల కలరింగ్, టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్‌శాఖ సంబంధిత పనులన్నింటిని 24వ తేదీ నాటికి పూర్తిచేయాలని 25వ తేదీన పనులను ప్రారంభోత్సవం చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు మినీ సమ్మక్క సారలమ్మ జాతరలలో వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం 54లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే 9లక్షల ఎంపీ నిధులతో 6జాతరలలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఫార్మేషన్ రోడ్లు, విద్యుత్ వంటి పనులకు మరో 26లక్షలు మంజూరు చేసినట్లు మొత్తం 89లక్షల 50వేలతో జాతరలలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్నిరకాల వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. జాతర స్పెషల్ ఆఫీసర్లు జాతర జరిగే నాలుగు రోజులు అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. జాతరలలో పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలని, జాతర జరిగే ప్రాంతంలోని చుట్టుపక్కల గ్రామాలనుండి



పారిశుధ్య సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రతచర్యలు తీసుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి జాతరలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయకమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆర్డీవో వెంకన్న, లింగంపల్లి జాతర చైర్మన్ కందకొలు శ్రీనివాస్, శ్రీపతిపల్లి చైర్మన్ పింగిలి యోగనధన్ రెడ్డి, పంచాయతీరాజ్, విద్యుత్, రూరల్ వాటర్ సప్లై, ఎండోమెంట్, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులు, జాతర కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ పోగొట్టుకున్న బాధితులకు తిరిగి అప్పగించిన పోలీసులు

**జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :**

సీఇఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ పోగొట్టుకున్న బాధితులు తిరిగి వారి ఫోన్ లభించే అవకాశం ఉంటుందని డీసీపీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. సీఇఐఆర్ పోర్టల ద్వారా మొబైల్ ఫోన్లను ట్రేసింగ్‌చేసి బాధితులకు తిరిగి అందచేసే కార్యక్రమంలో భాగంగా గురువారం జనగామ ఏసీపీ కాన్ఫరెన్స్‌హాల్‌లో మొబైల్ పోగొట్టుకున్న సుమారు 50మంది బాధితులకు మొబైల్ ఫోన్లను వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అప్పగించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసి సీఇఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా మొబైల్ రికవరీ అయ్యే



అవకాశం ఉంటుందని తెలియచేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీలు, సీఐలు, పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జనగామ వార్త



# నేడు మంత్రి సీతక్కచేతుల మీదుగా శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు సీతక్క చేతుల మీదుగా నేడు (శుక్రవారం) జనగామ జిల్లాలో పలు ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాలు ఉన్న సందర్భంగా అందుకు సంబంధించిన పనులని గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పరిశీలించారు. హైదరాబాద్ నుండి జనగామ పట్టణంలోకి వచ్చే ఎంట్రన్స్ (జనగామ బైపాస్ )వద్ద ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను, జనగామ బస్టాండ్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సూర్యనమస్కారాల విగ్రహాలను, బతుకమ్మకుంటలో ఏర్పాటుచేసిన ఓపెన్‌పార్క్, పంచతంత్రపార్క్ అలాగే దయానిలయంలో నిర్మించిన ఇంటిగ్రెటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌కి సంబందించిన తదితర ప్రారంభోత్సవాల పనులని కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డీవో గోపిరామ్, ఆర్ అండ్ బి ఈఈ, మున్సిపల్ కమిషనర్, డిఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలి

**జనగామ టౌన్, జనవరి 22 ప్రభాతవార్త :**



జనగామ జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం - 2026ను ఈనెల 23న ఉదయం 11:30గంటలకు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో తప్పనిసరిగా సామూహిక ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగుల్లో, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ప్రజాభాగస్వామ్యంతో నిర్వహించి విజయవంతం చేయాలనీ కలెక్టర్ సూచించారు.

## కొడ్వటూరులో మద్యపాన నిషేధం

### - గ్రామసభలో గ్రామస్థుల ఏకగ్రీవ తీర్మానం

**బచ్చన్నపేట, జనవరి 22 ప్రభాతవార్త :**



ఇకపై మద్యం తాగేది లేదంటూ బచ్చన్నపేట మండలం కొడవటూరులో గ్రామస్థులు తేల్చిచెప్పారు. గ్రామంలో మద్యపానాన్ని నిషేధిస్తున్నామని, మద్యం ఎవరైనా అమ్మినా, కొనుగోలు చేసినా, తాగినా జరిమానా విధించనున్నట్టు గ్రామస్థులు గ్రామసభలో సర్పంచ్ నీలకవిత ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మద్యంతాగడం వల్ల అనారోగ్యానికి గురై కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. మద్యపాన నిషేధం తక్షణమే అమలులోకి వస్తుందని, ఎవరైనా గ్రామంలో మద్యం అమ్మడానికివస్తే వారిని పోలీసులకు అప్పగిస్తామని హెచ్చరించారు. అనంతరం మద్యపాన నిషేధంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొడవటూరు గ్రామసర్పంచ్ నీల కవిత, ఉపసర్పంచ్ గంగం దయాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఎంపీపీఎస్ హెచ్ఎం రాజశ్రీ, ఉన్నత ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం, స్వామి, పంచాయతీ కార్యదర్శి రూప, ఏఈవో అజయ్, అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలక్ష్మి, శ్యామల, వివోఎలు వాణి, శోభ, ఆశా కార్యకర్త అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.




# అసత్యపు ఆరోపణలు చేసిన పెద్ది క్షమాపణ చెప్పాలి



**- కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల సారంగం గౌడ్**

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లం దందా కొనసాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన ఆరోపణలను వారు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి దుకాణం మూసుకుంటానని, లేదంటే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ గురువారం పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజా నిరసన ర్యాలీలో నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ నాయకులు బెల్లం దంద కొనసాగిస్తున్నారని అంబేద్కర్ సాక్షిగా ప్రసంగించడం వారి అవివేకానికి అద్దం పట్టినట్లుగా ఉందని, నర్సంపేట పట్టణంలో కిరాణం షాపులలో అమ్మవార్లకు స్వేచ్ఛగా బెల్లం విక్రయిస్తుంటే కల్లు ఉన్న కబోదిలా దందా అని మాట్లాడడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. దందాకు చిరునామా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని అందుకే బిఆర్ఎస్ ప్రభుత్వంలో బెల్లం విక్రయము కొనసాగించిన విధానమే కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతుందనే భ్రమలో ఉన్నారని వారు పేర్కొన్నారు. ప్రజా నిరసన ర్యాలీల పేరిట డబ్బులు ఇచ్చి ప్రజలను జమ చేసినం కదా ప్రసంగించకపోతే ప్రజల్లో పలుస పడుతాం అని ఏదో ఒకటి అడ్డగోలుగా ప్రసంగిస్తే ప్రజలే రాళ్లతో కొడతారని పేర్కొన్నారు. అధికారం లేకపోవడంతో వైరాగ్యంలో ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియని స్థితిలో పెద్ది సుదర్శన్ రెడ్డి ఉన్నారని, పట్టణంలో ఒక్కరే బెల్లం అమ్ముతామని హుకుం జారీ చేశారని వారు చేసిన ఆరోపణలు వాస్తవమైతే బహిర్గతం చేయాలని లేదంటే తన అరుపులు గ్రామసింహ అరుపులని అంగీకరించాలని సారంగం పేర్కొన్నారు. హుకుం జారి చేయడానికి నేను ఎక్సైజ్ అధికారిని కాదు, పోలీస్ అధికారిని కాదు, కేవలం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడను అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో పట్టణంలో బెల్లం వ్యాపారం ఎవరి హుకుం లో కొనసాగిందో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఒక కన్ను సరిగ్గా కనబడడం లేదు అది వారే బహిరంగల సభలో పేర్కొన్న నిజం కావున వారు కంటి ఆపరేషన్ నేటికీ చేసుకొని ఉంటే పట్టణంలో ప్రతి కిరాణం షాప్ సందర్శిద్దాం బెల్లం వ్యాపారం దందాగా కొనసాగుతుందా అమ్మవారి పేరుమీద స్వేచ్ఛగా భక్తులకు అందుతుందా అనేది ప్రత్యక్షంగా చూపిస్తా..మీరు వచ్చినా సరే మీ ప్రభుత్వంలో బెల్లం దందా చేసిన వారిని పంపిన సరే అంబేద్కర్ సాక్షిగా నేను సిద్ధంగా ఉంటా దమ్ముంటే మీరు ఎప్పుడైనా పిలవండి లేదా నన్ను పిలువమన్న పిలుస్తా దమ్ముంటే నా సవాల్ ను బిఆర్ఎస్ నాయకులు స్వీకరించాలి అని కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ డిమాండ్ చేశారు

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక



నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ 22వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ఆర్షులై పులిగిల్ల భాస్కర్ ఆధ్వర్యంలో సుమారుగా 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రిక్వెస్ట్ బస్సు స్టాప్ ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కమిటీ, స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో నర్సంపేట సరిహద్దులో గల ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జిల్లా ఆస్పత్రి కి రవాణా సదుపాయాలు లేక రోగులు వారి బంధువులు డాక్టర్ లను కలవడానికి ఆసుపత్రికి చేరుకోవడానికి రవాణా సౌకర్యాలు లేక ప్రైవేటు వాహనాలు ఆటోలకు 200 వరకు చెల్లించలేక బీద రోగులు వారి బంధువులు ఆర్థికంగా భౌతికంగా చాలా నష్టపోతున్నందున ఎమ్మెల్యే మాధవ రెడ్డి ని రోగులందరికీ తరపున అభ్యర్థించి ఆర్టీసీ రిక్వెస్ట్ బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని అల్లే పాకాల్ రోడ్ కు ఇరువైపులా బస్సు షెల్టర్లు షెడ్డులు



ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా బస్సు షెల్టర్లు షెడ్డులు నిర్మిస్తామని, 40 సీట్ల ఒక మినీ బస్సును కూడా అప్ అండ్ డౌన్ నర్సంపేట పాత దావఖాన నుండి మెడికల్ కాలేజీ వరకు నడిపిస్తామని తప్పనిసరిగా పాకాల కొత్తగూడ కు వెళ్లేటప్పుడు తిరిగి వచ్చేటప్పుడు బస్సులు ఆపాలని ఆర్టీసీ వారికి ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్టీసీ డిఎం ప్రసూనలక్ష్మి కూడా తప్పనిసరిగా మెడికల్ కాలేజీ జిల్లా ఆస్పత్రి వద్ద బస్సు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఆపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, జిల్లా వినియోగదారుల ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ మరియు స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడుబెజ్జంకి ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ కన్వీనర్, ప్రతిభా సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి, విజిలెన్స్ కమిటీ మెంబర్స్ నాగెల్లి సారంగం, గండి యాదగిరి, వెంకటాచారి, సొల్లేటి సంపత్, వెల్పుల కృష్ణ, మొగిలిచర్ల రాము, బండి రమేష్, వేముల సాంబయ్య, కొమురయ్య, వీరస్వామి, ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు



నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

నేటి బాలబాలికలే రేపటి భావి భారత పౌరులని అలాంటి బాలలకు పౌష్టికాహారం అందించి తీర్చిదిద్దడమే లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని మండలంలోని ముచ్చింపుల తండా గ్రామ సర్పంచ్ మచ్చిక రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి బాలబాలికలకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ.. బాల బాలికలకు బాల్య దశ నుండే పౌష్టికాహారం అందిస్తే వారి ఎదుగుదలలోని అనారోగ్య సమస్యలు తలెత్తవని గుర్తు చేశారు. తల్లులు బాలింతల సైతం అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవడంతో పాటు అంగన్వాడీ టీచర్ల సూచనలను పాటించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు శోభన్. వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్ రాజమణి.చిన్నారులు బాలింతలు తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రజక వృత్తిదారుల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

తెలంగాణ రజక వృత్తిదారుల సమైక్య రాష్ట్ర సమితి అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య రజక కుల బాంధవుల సమక్షంలో నూతన క్యాలెండర్‌ను పొనుగోటి గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి ప్రభుత్వం శాఖాపరమైన అన్నిచర్యలు చేపట్టాలి, 18 రాష్ట్రాలలో చేర్చిన విధంగా తెలంగాణలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి, రజక ఫెడరేషన్ కు వెంటనే పాలకమండలి ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలన్నారు. రజక



వృత్తిదారులకు ఉన్న అన్ని ప్రభుత్వ జీవోలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల ద్వారా పూర్తిగా అమలయ్యేలా చూడాలి, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజక వృత్తిదారుడికి 4000 రూపాయల పింఛన్ మంజూరు చేయాలి దోబీ ఘాట్ల పరిరక్షణ మౌలిక వసతుల కల్పన నూతన కేటాయింపులు ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించాలన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రజక వృత్తిదారులకు కొనసాగుతున్న 250 యూనిట్ల ఉచిత కరెంటును 500 యూనిట్లకు పెంచాలి మేజర్ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు జిల్లా మండలాల కేంద్రాల్లో రజక సంక్షేమ భవన్ లు నిర్మించాలి రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ చేసుకున్న రజక సొసైటీలకు ఒక్కొక్క దానికి 30 లక్షలు చొప్పున సబ్సిడీ రుణాలు ఖాతాల్లో జమ చేయాలన్నారు. వారికి గత ప్రభుత్వం మాట ఇచ్చి తప్పి నా దొరనిలో ఈ ప్రభుత్వం ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పొనుగోటి గోపాల్, మామిదాల నరసయ్య, రాయరాకుల శ్రీనివాస్, సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్, మునుకుంట్ల రాంబాబు, ఉప్పుల శ్రీను, మాదాసి శీను, రాయరాకుల సందీప్, వినీత్ తదితర కుల బంధువులు పాల్గొన్నారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



నల్లబెల్లి, జనవరి 22, ప్రభాతవార్త

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు పడడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయని కొండాపూర్ సర్పంచ్ అబ్బరబోయిన లలిత సురేష్. పేర్కొన్నారు. గురువారం మండల ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు పి కైలాసం అధ్యక్షతన క్రీడలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ లలితా సురేష్ క్రీడలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా విద్యను అభ్యసించి క్రీడలలో రాణించాలని వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం తో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని ఆమె తెలిపారు. అనంతరం క్రీడలలో విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే. నాగరాజు. ఎం.వెంకట్ వి.ప్రవీణ్ కుమార్.యు.అనిత. విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నర్సంపేట, జనవరి 22, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనుల వివరాలు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు రాములు నాయక్ తండ లో 40 లక్షల తో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి



శంకుస్థాపన, 16వ వార్డు పర్శ నాయక్ తండ లో 70 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, శంకుస్థాపన, నాగుర్ల పల్లె 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు శంకుస్థాపన, 10 లక్షలతో యాదవ్ సంఘం భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన, డివిజన్ లారీ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ కు10 లక్షలతో నిర్మాణానికి శంకుస్థాపన రైస్ మిల్లు డ్రైవర్స్ కు కమ్యూనిటీ హాల్ 10 లక్షలతో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ని యువజన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట

**జిల్లా రవాణా శాఖ**

**అధికారి మహమ్మద్ సంధాని**

**భూపాలపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో 4వ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానంలో ఉండటం ఆందోళనకరమని జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని అన్నారు. రోడ్డు భద్రతా మహోత్సవాలు గత 37 సంవత్సరాలుగా వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని పేర్కొన్నారు. అందుకే నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంజూరు నగర్‌లోని మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2026 సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన



అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులకు కూడా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులను సూచించారు. నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మోటారు సైకిళ్ల ద్వారానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకొని మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సక్రమంగా వెళ్లకపోవడం, అశ్రద్ధ, సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడవడం లేదా వాహనం నడపడం, జిగ్‌జాగ్‌గా వెళ్లడం, అతివేగం వంటి కారణాల వల్ల వాహనం నడిపే సమయంలో ధ్యాస లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ రవి, ఏఎంవిఐలు శ్రీనివాస్, సుందర్ లాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2026 ముగింపు

**మొగుళ్లపల్లి, జనవరి 22, ప్రభాత వార్త:**



ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్లపల్లి పాఠశాల ఆవరణలో సీఎం కప్ 2026 క్లస్టర్ లెవెల్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగింపు జరిగినది. మొగుళ్లపల్లి క్లస్టర్ల క్రీడా పోటీలకు తహసిల్దార్ సునీత, మండల పరిషత్ సూపరిండెంట్ సత్యనారాయణ హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రభుత్వం తీసుకున్నటువంటి సీఎం కప్ 2026 పాల్గొనే క్రీడాకారులు వారి ప్రతిభను ప్రదర్శించి మండల స్థాయికి సెలెక్ట్ కావాలని, ఆటల ద్వారా శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు వివిధ ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉన్నందున మంచి ప్రతిభ కనబరిచి మీ ఊరికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, కుమారస్వామి, ప్రవీణ్ పద్మా, కళ్యాణి,లలిత విజయభాస్కర్ మండల సీనియర్ పీడీ రాజయ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిలుకమారి శ్రీనివాస్ ఘనంగా సన్మానం

**మొగుళ్లపల్లి, జనవరి22 , ప్రభాత వార్త:**

ఇటీవల మొగుళ్లపల్లి గ్రామపంచాయతీ ఎనిమిదవ వార్డు నంబర్ గా గెలుపొందిన చిలుకమారి శ్రీనివాస్ మొగుళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం నాయకులు చేనేత కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ శ్రీనివాస్ వార్డ్ నెంబర్ గా గెలుపొందడం ఆనందదాయకమని, మొగుళ్లపల్లి సమగ్ర అభివృద్ధి కోసం పాలకమండలి అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ముఖ్యంగా చేనేత కార్మికులు పొద్దంతా కష్టపడితే 200 రూపాయల కూడా కూలి గిట్టుబాటు కావడం లేదని, కావున రాష్ట్ర ప్రభుత్వం నెలకు 20 వేల రూపాయలు కూలిగిట్టుబాటు అయ్యే విధంగా పనికల్పించాలని ప్రతినెల చేనేత బంధు పథకం కింద ..2,000 నేత కార్మికునికి కండెల చుట్టే వారికి 500 రూపాయలు గత ప్రభుత్వంఅందించిన విధంగానే ఈ ప్రభుత్వం కూడా అందించి చేనేత కార్మికులకు చేయూతనివ్వాలని మరియు 50 నిండిన చేనేత కార్మికులకు వృద్ధాప్య పింఛను వెంటనే మంజూరు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కోరారు.



## సీజ్ చేసిన ఇసుక డంప్ నేడు వేలం పాట

**గార్ల,జనవరి22,ప్రభాతవార్త:**

మండలకేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా డంపు చేసిన 35ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకకు నేడు స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఉదయం 11.30గంటలకు వేలంపాట నిర్వహించనున్నట్లు తహశీల్దారు శారధ గురువారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. వేలంపాటలో పాల్గొనే వారు ముందుకు సీజ్ చేసిన ఇసుకడంపును పరిశీలించి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

## బయ్యారంలో శిథిలమైన రోడ్లను పున:నిర్మించాలి

**-ఆర్‌అండ్‌బి ఈఈ బీమ్లానాయక్‌ను**

**కలసిన బయ్యారం సర్పంచ్**

**బయ్యారం,జనవరి22,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో ఆర్‌అండ్‌బి రోడ్లు శిథిలమైన వాటిని పునరుద్దరిచాలని బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ గురువారం మహబూబాబాద్ ఆర్ అండ్ బి ఈఈ భీమ్లానాయక్‌ను కలసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మండలంలో ఆర్ అండ్ బి రోడ్లు బస్టాండ్ సెంటర్ నుండి శోక్లాతండా బిటి రోడ్డు నిర్మాణం త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. బయ్యారం కోదండరామాలయ ఫంక్షన్ హాల్ అరకొర సదుపాయాలు కలిగి ఉన్న నేపథ్యంలో నిధులు సమకూర్చి అభివృద్ధి పథంలో నడిపించేలా కృషిచేయాలని కోరగా స్పందించిన ఈఈ ఆలయ కమిటీ నిర్వహకులతో మాట్లాడానని ఫంక్షనహాల్ అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గాదె కృష్ణారెడ్డి, కార్యదర్శి కొల్ల వెంకటేశ్వరరావు, పెద్దినేని వెంకటేశ్వరరావు, సత్తిబాబు, మల్లయ్య, సతీష్, పృద్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా భూక్య రవి నాయక్

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 22.**



సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా గురువారం బాధ్యతలు స్వీకరించినట్లు భూక్య రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ వెంకన్న నాయక్ నేతృత్వంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్ జిల్లా అధ్యక్షులు నందులాల్ నాయక్ ఆధ్వర్యంలో పని చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం భూక్య రవి నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన జాతికోసం చేస్తున్న అలుపెరుగని పోరాటాలు,జాతి కోసం, జాతి శ్రేయస్సు కోసం,నా వంతు కృషి చేస్తానని, నాకు బాధ్యత నిచ్చిన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీకి,జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.





## ప్రభుత్వ అధికారులు జవాబు దారు తను కలిగి ఉండాలి

**తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్**

**చిట్యాల, జనవరి 22 ప్రభాతవార్త:**

ప్రభుత్వ అధికారులు జవాబుదారుతను కలిగి ఉండాలని తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ అన్నారు . ఈ మేరకు గురువారం తన కార్యాలయంలోసమాచార హక్కు చట్టం 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం లాగా పనిచేస్తుందని పేర్కొన్నారు. పౌరులు అడిగిన సమాచారాన్ని నిర్ణీత గడువుల్లో ప్రభుత్వ అధికారులు ఇవ్వాల్సిన అవసరం ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, చిట్యాల మండల కన్వీనర్ ఏలేటి రామ్ రెడ్డి, గుర్రప్ప,శ్రీధర్, సత్యనారాయణ ,రాఘవరెడ్డి, జిపిఓ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం జాతరకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది

**పరకాల డిపో మేనేజర్ జి రాంప్రసాద్**

**చిట్యాల, జనవరి 22 ప్రభాతవార్త:**



మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కు వెళ్లే మహిళలకు ఆర్టీసీలో మహాలక్ష్మి ్మ పథకం వర్తిస్తుందని పరకాల డిపో మేనేజర్ జి రాంప్రసాద్ తెలిపారు. మండల కేంద్రం నుండి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లేందుకు 30 ఆర్ టి సి బస్ సర్వీసులను కేటాయిస్తున్నట్లు చెప్పారు. పెద్దలకు రూ 250, పిల్లలకు రూ 150 చార్జీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈనెల 27 నుండి 30 వరకు చిట్యాల ఆర్టీసీ సెంటర్ నుండి బస్సు సర్వీసులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షి తమైన ప్రయాణమని స్పష్టం చేశారు. ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సు సర్వీసులోనే వెళ్లాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే వారిని అమ్మవార్ల గద్దెల వరకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.

## జయశంకర్ జిల్లాలో చేనేత రుణమాఫీ పథకం

**భూపాలపల్లి రూరల్, జనవరి 22, ప్రభాతవార్త:**

చేనేత ఋణమాపి పథకంను అమలు చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం . జీవో నెంబర్.56 ను విడుదల చేసింది దీనిలో భాగంగా 01/04/2017 నుండి 31/03/2024 వరకు చేనేత కార్మికుల సంక్షేమం కొరకు వారి వృత్తికి సంబంధించి వర్కింగ్ కాపిటల్ నిమిత్తం వివిధ బ్యాంకులనుండి తీసుకున్న ఋణాలని మాఫీ చేయుటకు చేనేత ఋణమాపి పథకంను అమలు చేయడం జరుగుతుంది. ఈ పథకంలో భాగంగా వరంగల్ జిల్లాలోని వివిధ బ్యాంకు బ్రాంచ్ ల నుండి చేనేత వృత్తికి సంబంధించిన వర్కింగ్ కాపిటల్ నిమిత్తం (84) మంది చేనేత కార్మికులు తీసుకున్న బాకీ వున్న ఋణములు రూ.51,00,000/ మరియు (56) మంది చేనేత కార్మికులు తీసుకుని తీర్చివేయబడిన ఋణములు రూ.28,00,000/ మొత్తం కలిపి (140) మంది చేనేత కార్మికుల రూ.79,00,000/ చేనేత రుణమాఫీ పథకం కొరకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్ జయశంకర్ భుపాలపల్లి నేతృత్వంలో జిల్లా కమిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది, రూ.79,00,000/ చేనేత రుణమాఫీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసియున్నారు ఈ నిధులను (140) మంది చేనేత కార్మికుల యొక్క బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందని చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు వెంకట రెడ్డి తెలిపారు..

# గృహహింస చట్టంపై మహిళలు అవగాహన పెంచుకోవాలి

మహబూబాబాద్ టౌన్, జనవరి22, ప్రభాతవార్త:




గృహహింసపై మహిళలందరు అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గుమ్మనూరు రైతువేదికలో అంగన్వాడి మహిళలకు గృహహింస చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు నాగేశ్వరరావు, వై.చెన్నమల్లారెడ్డి, వి.రాజ్ కృష్ణలు గృహహింస చట్టంతో వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. గృహహింస జరిగినప్పుడు మహిళలు తీసుకోవాల్సిన చర్యలు, న్యాయస్థానాల ద్వారా వారికి అందే వివిధ సౌకర్యాలను గురించి నాగేశ్వరరావు వివరించగా, గృహహింస వరకట్న కేసులు, విడాకులు, ఆస్తి తగాదా తదితర కుటుంబ సంబంధిత కేసులలో మధ్యవర్తిత్వ ప్రాధాన్యాన్ని న్యాయవాది వై.చెన్న మల్లారెడ్డి వివరించారు. మహిళలకు న్యాయసేవాధికార సంస్థ ద్వారా అందే ఉచిత న్యాయ సహాయం తదితరాల గురించి అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.రాజ్‌కృష్ణ వివరించారు. జిల్లా సంక్షేమ అధికారిని సబిత, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డిలు సహకరించగా ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి22, ప్రభాతవార్త:




జిల్లా మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం 2026–27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్‌లకై సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస రావు మాట్లాడుతూ 6,7,8తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలకు కేవలం ముస్లిం, మైనార్టీ విద్యార్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ తరగతిలో 75శాతం సీట్లు ముస్లిం మైనార్టీలకు, 25శాతం ఇతరులకు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. మైనార్టీయేతర విద్యార్థులకు లక్కీ డిప్ ద్వారా సీట్లు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కాలేజ్ ప్రిన్సిపల్ రహీంహుస్సైన్, మాశీర కమిటీ అధ్యక్షులు ఇక్బాల్, జాకీర్‌హుస్సైన్, వాహెద్, వక్ఫ్‌బోర్డు సభ్యులు అలీపాషా, సయ్యద్ ఇన్న, నదీమ్‌ఖాన్, చాంద్, అఖిల్, యూసఫ్, అప్సర్, సాబీర్‌అలీ, ఇబ్రహీం, ఇస్మాయిల్, షకీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిపై అధికారులకు సర్పంచ్ వినతి

చిన్నగూడూరు, జనవరి22, ప్రభాతవార్త:

మండలంలోని గుండంరాజుపల్లి గ్రామ అభివృద్ధి, ప్రజారోగ్య సమస్యల పరిష్కారానికి డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గుండంరాజుపల్లి గ్రామ సర్పంచ్ గునిగంటి కమలాకర్ సంబంధిత శాఖల అధికారులకు గురువారం వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కేంద్రప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన క్లస్టర్ ఎంపికలో గుండంరాజుపల్లిని చేర్చాలని మండల వ్యవసాయ అధికారికి విజ్ఞప్తి చేశారు. చిన్నగూడూరు నూతన మండలంగా ఏర్పాటు కావడంతో ప్రజారోగ్య సేవలలో మార్పులు అవసరమైయ్యాయని వైద్యాధికారి వినతి అందజేశారు. పిహెచ్‌సి సెంటర్ దూరంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారని గుడంరాజుపల్లిలో 2200లకు పైగా జనాభా ఉన్నారని హెల్త్ సబ్‌సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, జనాభా ప్రాతిపదికన ఆశా వర్కర్‌ను నియమించాలని కోరారు. గ్రామాభివృద్ధిపై సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ కమలాకర్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు బిక్కునాయక్, మేఘ్య తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన సాధన కమిటీ

గార్ల, జనవరి22, ప్రభాతవార్త:



మండలంలోని ముల్కనూరు వద్ద పాకాల నుండి బయ్యారం అలుగు నుండి వచ్చే ఏర్లను గురువారం మున్నేరు జలసాధన కమిటీ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ గంగావతి లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ గత 50ఏళ్లగా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయాలని రాజకీయ పార్టీలు రైతు సంఘాలు ఆందోళన చేసిన ఫలితంగా 2009లో ఈ ప్రాజెక్టుకు జీవో 1076 తీసుకరావడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇద్దరు మంత్రులు ఆ జీవోను తుంగలో తొక్కి జీవో 98ని తీసుకొచ్చి గార్ల మండల రైతుల పొట్ట గొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై ఉక్కుపాదం మోపి కాలువ తీసుకొని పోతే రైతాంగం ఊరుకోరని ఉద్యమించి తీరుతామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, కట్టబోయిన శ్రీనివాస్, గౌని ఐలయ్య, విశ్వ, సత్యం, సక్రు, వెంకన్న, మురళీ, తారక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుల సురక్షిత ప్రయాణమే అరైవ్ అలైవ్ కార్యక్రమ ఉద్దేశ్యం

**-గార్ల,బయ్యారం సీఐ రవీందర్**

బయ్యారం, జనవరి22, ప్రభాతవార్త:




రోడ్డు ప్రమాదాలను తగ్గించి వాహనదారుల సురక్షిత ప్రయాణాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్–అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు గార్ల–బయ్యారం సీఐ రవీందర్ తెలిపారు. జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు గురువారం బయ్యారం లారీ అసోసియేషన్ వద్ద ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో సిఐ పాల్గొని రోడ్డుభద్రత నియమాలు వివరించి బయ్యారంలో గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ దానికి గల కారణాలను వివరించారు. ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి, సీటబెల్టు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వకూడదని, సెల్‌పోన్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## వింత రోగంతో వీధి కుక్కలు

**-భయాందోళనలో స్థానికులు**

బయ్యారం, జనవరి22, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో వీధి కుక్కలకు వింతరోగం సోకిందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండలకేంద్రంలోని ఏ వీధికి వెళ్లిని కుక్కలకు చర్మం ఊడి నల్లటి, ఎర్రటి మచ్చలతో దర్శనమిస్తున్నాయి. దద్దుర్లు లేచి దురదతో కుక్కలకు పుండ్లు, నీరు కారడంతో ఈగలు, దోమలు వాలి ఇండ్లలోకి వస్తున్నాయని కుక్కలకు సోకిన ఎలర్జీ చర్మ రోగం మనుషులకు సోకే ప్రమాదం ఉందని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలు నిర్వహిసునతన్న విందులు, వినోదాలు, పలు శుభకార్యాల వద్ద కుళ్లిన మిగులు వ్యర్థాలు తిని వ్యాదుల బారిన పడుతున్నాయి. అలాగే మండలకేంద్రంలో పారిశుద్యం శానిటేషన్ పనులపై గ్రామ పంచాయతీ అధికారులు చొరవచూపాలని, కుక్కలకు పశువైద్య అధికారులు సూచనలు, సలహాలతో నివారణ చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యం కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కురియాల చంద్రయ్యకు పరామర్శ

**-బిజెపి మండల కార్యదర్శి శ్రీనివాస్**

బయ్యారం, జనవరి22, ప్రభాతవార్త:



బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీకి చెందిన బిజెపి ఓబిసి మండల అధ్యక్షుడు కురియాల చంద్రయ్యకు బుధవారం అర్ధరాత్రి చాతినొప్పి రావడంతో అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ఖమ్మం సంకల్ప ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చంద్రయ్యకు స్టంట్ వేసి చికిత్స అందించారు. ఈ సందర్భంగా బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చంద్రయ్యను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనవెంట కాంగ్రెస్ నాయకులు సుమన్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ భద్రత

గార్ల, జనవరి22, ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని స్థానిక నెహ్రుసెంటర్ సమీపంలో పలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు సర్పంచ్ పార్వతిహత్తిరాం ఇనుప జాలి వేసి భద్రత కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేకసార్లు కోతులు ట్రాన్స్‌పార్మర్‌లపై ఎగురడంతో ఫీజులు కొట్టేయడంతో విద్యుత్ సమస్యలు ఎక్కువ అవడంతో జాలి వేసి భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మధు, లైన్‌మెన్ వెంకన్న, సిబ్బంది, నరేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి...

తొర్రూరు జనవరి 22 ప్రభాత వా

పాడి రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురి రామలింగం కోరారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. పలు పశువులను




పరీక్షి ంచి రైతులకు మందులు పంపిణీ చేశారు పశు వైద్యాధికారి డాక్టర్ మాధవి తో కలిసి నలుగురి రామలింగం మాట్లాడారు. సంతానో త్పత్తికి ఉపయోగపడని పాడి పశువు లను పశువైద్యుల సూచనలతో వైద్యం చేయించి సంతానానికి ఉపయోగ పడేలా చర్యలు తీసుకో వాలన్నారు. పశువుల ఎద ఇంజక్షన్ రాయితీపై రైతులకు రూ.150కు అందజే యడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో 74 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. పశువులన్నింటికీ టీకాలు తప్పనిసరిగా చేసుకోవాలని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు లంపి స్కిన్ వ్యాధి, ఈగలు, దోమలు, గోమార్లు ద్వారా వ్యాపిస్తుందని పశువులను శుభ్రంగా ఉంచుకోవడం సైపర్ మెత్రిన్ ద్రావణాన్ని 2 ఎమ్ ఎల్ ఒక లీటర్ నీటిలో పిచికారి చేయడం వలన వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న టీకాలను విధిగా రైతులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు పశువులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించి పశువులకు ఖనిజలవన మిశ్రమాన్ని మందులను ఉచితంగా అందజేశారు ఈ శిబిరంలో లంపస్కిన్ వ్యాధి టీకాలు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు గ్రామ పాడి రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత

నెల్లికుదురు,జనవరి 22,ప్రభాత వా

మ్తండలంలోని ఆలేరు జడ్పిఎసెస్పాఠశాల విద్యార్థులకుగురువారం రోజున ఎచ్ఎం రాందాస్ అధ్యక్షతన నాల్ల ఓం ప్రకాశ్ పదవతరగతి



విద్యార్థులకు, సర్పంచ్ నాయిని పద్మసత్యపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ గన్న హరీష్ చేతుల మీదుగా స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఎచ్ఎం రాందాస్ విద్యార్థులకు మెటీరియల్స్ అందచేసిన దాత నాల్ల ఓం ప్రకాష్ ను అభినందించారు. ఈ మెటీరియల్ సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. మెటీరియల్స్ అందించటంలో సంధానకర్తగా వ్యవహరించిన ఆలేరు పాఠశాల మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ మహేశ్ గారిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ల్యాప్టాప్ అందజేసిన హుస్సేన్ నాయక్

ఇనుగుర్తి, జనవరి 22, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న బొమ్మెనబోయిన మహేశ్వరి కి దాదాపు 35 వేల రూపాయల



విలువ గల ల్యాప్ టాప్ ను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అందజేశారు. నిరుపేదలు చదువులో రాణించాలనే సంకల్పంతో తాను నిత్యం అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మహేశ్వరికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ క్రింద ల్యాప్ టాప్ ను అందజేసినట్లు మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కామినేని బాలరాజు, జిల్లా నాయకులు బోగ అనిల్, గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో క్రీడా ప్రతిభ వెలికితీయడం కోసమే "సీఎం కప్ పోటీలు"

### ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ ఇనుగుర్తిలో ముగిసిన సీఎం కప్ పోటీల ఎంపికలు

ఇనుగుర్తి, జనవరి 22, ప్రభాతవార్త:

యువత పలు క్రీడలలో ప్రతిభను రాబట్టడం కోసమే సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ అన్నారు. ఈ క్రమంలో ఇనుగుర్తి మండల కేంద్రంలో సీఎం కప్ గ్రామీణ స్థాయి పోటీలలో ఎంపికలు ఇనుగుర్తి మండల కేంద్రంలో ముగింపు కార్యక్రమం నిర్వహించగా.. క్రీడా పోటీలను స్థానిక సర్పంచి తమ్మడపల్లి కుమార్, ఎంఈవో జంగ రూపారాణి గురువారం దిశ సభ్యులు గుజ్జునూరి బాబురావు, ఏఎంసీ డైరెక్టర్ కొట్టం రాము, వాలీబాల్ కోచ్ సట్ల భిక్షం, పీడీ ప్రణయ్ కలిసి ప్రారంభించారు. అంతకుముందు జరిగిన సమావేశంలో క్రీడాకారులనుద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ.. సీఎం కప్ పోటీలతో గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల ప్రతిభా నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయన్నారు. క్రీడాకారుల్లో ఐక్యత జాతీయ భావం పెరుగుతుందన్నారు. పోటీలలో సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్షి మ్రకాంత్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం భూక్య వీరన్న నాయక్, కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బూర ఇస్తారి, గుజ్జునూరి శ్రీకాంత్, మాంకాలి సలీమ్, ఎం.డీ రహీమ్, కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు కొలిపాక నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి అండగా వడ్డెర యూత్

ఇనుగుర్తి, జనవరి 22, ప్రభాతవార్త

:ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆలకుంట్ల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ క్రమంలో ఇనుగుర్తి వడ్డెర యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని గురువారం నాడు పరామర్శించారు. అనంతరం వెంకటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుమారులైన ఆలకుంట్ల కొమురుమల్లు, కుమార్ లను పరామర్శించి అండగా ఉంటామని భరోసానిచ్చారు. దశదిన కర్మ ఖర్చుల నిమిత్తం వడ్డెర యూత్ తరపున 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి వడ్డెర యూత్ అసోసియేషన్



సభ్యులు శేఖర్, అనిల్, గణేష్, ఎల్లస్వామి, మహేందర్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సమ్మక్క-సారలమ్మ జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ.

### మేడారం అమ్మవార్ల పూజారులకు పట్టు వస్త్రాల పంపిణీ.

### మేడారంలో అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలన

.ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

మేడారం మహా జాతర సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మేడారం పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఐటీడీఏ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో అమ్మవార్ల పూజారులకు పట్టు వస్త్రాలను మంత్రి సీతక్క అందజేశారు. అనంతరం ఎన్ఐటి మాజీ ప్రొఫెసర్ పాండురంగారావు రచించిన "శ్రీ సమ్మక్క-సారలమ్మ జీవిత చరిత్ర" గ్రంథాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సమ్మక్క-సారలమ్మ జీవిత చరిత్రపై పాండురంగారావు చేసిన చారిత్రక పరిశోధనను ప్రశంసించారు. ఇలాంటి మరిన్ని పరిశోధనలు జరగాలని, మేడారం జాతరకు యునెస్కో గుర్తింపు తీసుకురావాలన్న ఆకాంక్షను మంత్రి వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి సీతక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణాన్ని దర్శించుకున్నారు. గద్దెల వద్ద తెరగునీటి సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పక్కనే నిర్మాణంలో ఉన్న క్యూ లైన్ పనులను పరిశీలించి, వాటిని త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తదుపరి మంత్రి



ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను సందర్శించి, అక్కడ అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను పరిశీలించారు. జాతర విధుల్లో నిమగ్నమయ్యే సిబ్బందికి వసతి, భోజనం విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని మంత్రి సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి, జాతర సమయంలో మ్యూజియానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులన్నీ సమయానికి పూర్తి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుదీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, పూజారుల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ప్రొఫెసర్ పాండు రంగారావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు అడవుల్లో కొనసాగుతున్న జంతు గణన

## నేటి నుండి ట్రాన్సాక్ట్ విధానంలో ఆనవాళ్ల సేకరణ

*గూడూరు, జనవరి 22, ప్రభాతవార్త*

ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల క్రితం దేశ వ్యాప్తంగా చేపట్టిన వన్యప్రాణుల గణన ప్రక్రియ గూడూరు అడవుల్లో కూడా కొనసాగుతున్నది. వన్యప్రాణి విభాగం గూడూరు డివిజన్ పరిధిలోని గూడూరు రెంజ్‌లోని 26 బీట్లలో ఈ గణన ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఈనెల 20 నుండి ప్రారంభమైన వన్యప్రాణుల గణన ఈ నెల 25 వరకు ఆరు రోజుల పాటు నిర్వహించేందుకు షెడ్యూలు ఖరారు



చేసారు. ఇందులో మొదటి మూడు రోజుల ట్రయల్ ప్రక్రియ, తర్వాతి మూడు రోజులు ట్రాన్సాక్ట్ లైన్ విధానం ద్వారా గణన కొనసాగుతుంది. ఇందులో భాగంగా గూడూరు రేంజ్ పరిధిలో 52 మంది అటవీ అధికారులు, సిబ్బంది ట్రయల్ విధానంలో గురువారం నాటికి గణన పూర్తి చేసారు. ఈ విధానంలో మాంసాహార జంతువులు ఉనికిని గుర్తించేందుకు ఎన్యుమరేటింగ్ అధికారులు అడవుల్లో తిరుగుతూ సదరు జంతువుల పాద ముద్రలు, విసర్జకాలు, అవశేషాలను గుర్తించి అటవీ శాఖ రూపొందించిన ప్రత్యేక యాప్‌లో ఈ వివరాలను పొందుపరచినట్లు తెలిసింది. ఈ గణనలో ఎక్కువ శాతం అడవి నక్కలు, కుక్కలు, పిల్లులు, హైనాలు, తోడేళ్ల ఆనవాళ్ళు గుర్తించినట్లు తెలిసింది. ఒక చోట మాత్రం ఎలుగుబంటి సంచారాన్ని కూడా గుర్తించినట్లు సమాచారం. అయితే ఈ వివరాలు అధికారికంగా తెలియాల్సి ఉంది. ఎఫ్ఆర్వో సురేష్ పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ జంతు గణన కార్యక్రమంలో ముగ్గురు డిఆర్వోలు, సెక్షన్ అధికారులు, ఎఫ్‌బిఒలు, ఎనిమల్ ట్రాకర్స్, బేస్‌క్యాంపు సిబ్బంది పాల్గొంటున్నారు. కాగా మొదటి మూడు రోజుల ప్రక్రియ గురువారం నాటితో ముగిసిన క్రమంలో శుక్రవారం నుండి ట్రాన్సాక్ట్ లైనింగ్ ప్రక్రియ ద్వారా శాఖాహార జంతువుల కదలికలను గుర్తించనున్నారు. దీంతో గూడూరు అడవుల్లో ఉన్న దుప్పులు, కణుజులు, జింకలు, సాంబార్లు, అడవి పందులు, కొండ గొర్రెలు తదితర వన్యప్రాణుల సంఖ్య బయటకు రానుంది.

# సాంకేతికత సహాయంతో అభివృద్ధిని సాధించాలి

*గూడూరు, జనవరి 22, ప్రభాతవార్త*

ఎప్పటికప్పుడు మారుతూ వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. ఎస్‌బిఐ సహకారంతో మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 83 మంది సాంకేతిక విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మంజూరైన ల్యాప్‌టాప్‌లను హుసేన్‌నాయక్ గురువారం అందజేసారు. ఈ మేరకు గూడూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేసి మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు అందివచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో మరో బ్యాంకు ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి ఆ దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ల్యాప్‌ట్యాప్‌ల పంపిణీ కార్యక్రమానికి ముందు నూతన బ్యాంకు బ్రాంచిని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులతో పాటు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# గూడూరులో సిఎం కప్ క్రీడలు

*గూడూరు, జనవరి 22, ప్రభాతవార్త*

గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం సిఎం



కప్ క్రీడలను ప్రారంభించారు. మండలంలోని దామరవంచ, మచ్చర్ల, బొల్లెపల్లి క్లస్టర్ల స్థాయిలో ప్రారంభమైన ఈ క్రీడల్లో ఆయా గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడలను లాంఛనంగా ప్రారంభించిన హెచ్ఎంలు సత్యనారాయణ, సుజాతలు మాట్లాడుతూ ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో మండల స్థాయిలో ప్రతిభ ప్రదర్శించిన వారు అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయి వరకు ఎదిగే అవకాశం ఉందని అన్నారు. ఈ క్రీడల ప్రారంభంలో పిడిలు వెంకటేశ్వర్లు, పుష్పనీల, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మి, రజిత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*గూడూరు, జనవరి 22, ప్రభాతవార్త*

మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ఆర్థిక సహాయ చెక్కులను మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ గురువారం పంపిణి చేసినట్లు తహసీల్దార్ నాగభవాని తెలిపారు. మండలానికి చెందిన 50 మందికి ఈ పథకాల కింద ఆర్థిక సహాయం మంజూరు కాగా గురువారం మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సదరు చెక్కులను అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం : సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ

*కొత్తగూడ జనవరి 22 ప్రభాత వార్త :*

పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరం అని కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణలో



గాంధీనగర్ గ్రామానికి చెందిన మహ్మద్ యాకుబ్ కు రూ.18500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా!!!ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బోడ ఈర్య, టౌన్ ఉపాధ్యక్షులు వెలుదండి వేణు, మండల నాయకులు వజ్జ బాలరాజు,ఈర్య నాయక్, అఫ్జల్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు యాదగిరి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుకై నమోదు చేసుకోవాలి

*కొత్తగూడ, జనవరి 22, ప్రభాత వార్త*

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కై నమోదు చేసుకోవాలని ఎం ఈ వో గుమ్మడి లక్ష్మీ నారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో మండల స్థాయి జాతీయ ఓటర్ల దినోత్సవం ను పురస్కరించుకొని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాసం, డ్రాయింగ్, సోలో సాంగ్ లలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఈ వో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ముఖ్యంగా యువత ఓటు హక్కు ను బాధ్యతగా స్వీకరించాలని, మంచి లీడర్ ను ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి సారయ్య, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య, సోషల్ ఫోరమ్ తీగల రమేష్ గౌడ, రేగా పాపయ్య,డాక్టర్ వాసం వీరాస్వామి, బి మంగీలాల్, నామాల మోహన్, సీఆర్పీలు యల్ వెంకన్న, మంకిడి ఉపేందర్,జి లలిత, వి సంధ్య, యం స్వప్న, యస్ అరుణ, యం మల్లేశ్వరి, యం రజిత, ఎంపెల్లి రమేష్ పాల్గొన్నారు.



**గూడూరు వార్త**

**గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం**

# మిత్రుడి కుటుంబానికి సాయం

*కేసముద్రం, జనవరి 22, ప్రభాతవా*

అమీనాపురం గ్రామానికి చెందిన బండి బాలరాజు ఇటీవల మృతి చెందగా



ఆయనతో కలిసి చదువుకున్న 1993-94 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.బ్యాచ్ సభ్యులు సేకరించిన రూ.38,600 ల మొత్తాన్ని బాలరాజు కూతుళ్ల అనూష, శివాని మరియు భార్య మంజులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్స్ బ్యాచ్ అధ్యక్షుడు నల్లతీగల రవి, కార్యదర్శి రామడుగు ధర్మచారి, ఎస్.కె. అఫ్జల్, కమటం స్వామి, రాము, వీరభద్రాచారి, కరుణాకర్, సుధాకర్, శంకర్, సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు కౌన్సిలర్ బరిలో గంట కళావతి

## బీఆర్ ఎస్ పార్టీ నుంచి పోటీకి సిద్ధం

**ప్రజాసేవ కోసం ప్రజల ముందుకు మహిళ అధ్యక్షురాలు**

*పరకాల జనవరి 22 (ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల రాజకీయ వేడి మొదలైంది. వార్డుల వారీగా రిజర్వేషన్లు రావడంతో మున్సిపల్ కౌన్సిలర్ బరిలో తాము ఉంటున్నామని ఇప్పటి నుంచే ఆయా వార్డుల నుంచి పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఇందులో భాగంగానే మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు నుంచి పరకాల పట్టణ మహిళ కమిటీ అధ్యక్షురాలు గంట కళావతి కౌన్సిలర్ బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. 12వ వార్డులో రిజర్వేషన్ కలిసి రావడంతో బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా కళావతి పోటీ చేయనున్నారు. 12 వ వార్డు ప్రజల సమస్యలు, వార్డు అభివృద్ధి కోసం తనవంతు కృషిచేసేందుకు కౌన్సిలర్ బరిలో కళావతి పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పాలన, ఆయన ప్రవేశపెట్టిన ప్రజాపథకాలే బిఆర్ఎస్ పాపికి ప్రధాన బలం అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ 12వ వార్డు సమస్యల



పరిష్కారమే ధ్యేయంగా, ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డును అని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 12వ వార్డు ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు మరియు అభివృద్ధి పనులపై

# కుడాచైర్మన్, అధికారులతో సమీక్ష సమావేశం

వరంగల్ కలెక్టరేట్ ప్రభాత వార్త : 22 జనవరి.



జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,వైస్ చైర్పర్సన్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి జిల్లాలో పలు అభివృద్ధి పనులపైసంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించిన పెండింగ్ చెల్లింపులపై సమీక్షి ంచి, సంబంధిత శాఖలు వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలన్నారు. రోడ్డు పనుల విషయంలో ఫేజ్-1లో పూర్తైన పనుల పురోగతిని పరిశీలించి, ఫేజ్-2లో రోడ్ల నిర్మాణానికి భూసేకరణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్నరంగల్ బస్ స్టాండ్ పనుల పురోగతి సమీక్షి ంచి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఉర్సు గుట్ట సుందరీకరణ పనులను, దామెర చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు వేగవంతం చేయాలని అన్నారు. పాకాల సరస్సులో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, మరింత అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఖిలా వరంగల్ లోని పురావస్తు మ్యూజియంలోని మౌలిక వసతులు, నిర్వహణ, సందర్శకుల సౌకర్యాలపై సమీక్షి ంచి, పురావస్తు శాఖతో సమన్వయంతో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. పైడిపల్లి ప్రాంతంలోని సుందరీకరణ అంశాలపై కూడా సమీక్షి ంచి, పెండింగ్ సమస్యలను పరిష్కరించి పురోగతి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు లో 5 ఎకరాల స్థలాన్ని కుడా కు అభివృద్ధి నిమిత్తం వెంటనే అప్పగించటకు చర్యలు చేపట్టాలని జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ జోనల్ మేనేజర్ స్వామి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేసులో నాణ్యమైన, బాధ్యతాయుతమైన

# దర్యాప్తు వల్ల బాధితులకు న్యాయం చేకూరుతుంది

-జయశంకర్ భూపాలపల్లి

జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో నేర నియంత్రణ, శాంతి-భద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవలపై సమీక్ష నిర్వహించగా, పోలీస్ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి కేసులో నాణ్యమైన, బాధ్యతాయుతమైన దర్యాప్తు జరగడం వల్లనే బాధితులకు న్యాయం చేకూరుతుందని, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు సమర్థవంతంగా పని చేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా విచారణ పూర్తిచేయాలని, విధుల నిర్వహణలో నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్‌ను కఠినంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ ఎ.సూర్యనారాయణ, ఇన్స్పెక్టర్లు, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

-జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్

మహబూబాబాద్ క్రైమ్,జనవరి22,ప్రభాతవార్త:



జిల్లాలో ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వహించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి మాట్లాడుతూ నేరాల గుర్తింపు, డిటెక్షన్‌లో సిసి కెమెరాల వినియోగం, కీలకప్రాంతాలు, సున్నిత ప్రాంతాల్లో సిసి కెమెరాల పర్యవేక్షణను సమర్థవంతంగా కొనసాగించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన పెండింగ్ కేసులు, డిటెక్టెడ్ కేసులు, కన్విక్షన్ సాధించిన కేసుల పురోగతిని సమీక్షించారు. తీవ్రమైన, వివాదాస్పద కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు జరిపి బలమైన సాక్ష్యాలతో చార్జ్‌సీట్ దాఖలు చేయడం ద్వారా కోర్టుల్లో శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్ కేసుల తగ్గింపును లక్ష్యంగా చేసుకొని ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలకు సంబందించిన కేసులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా రాత్రి పెట్రోలింగ్ మరింత పటష్టంగా నిర్వహించాలన్నారు. ప్రజల్లో భద్రతా భావన పెంపొందేలా చర్యలు తీసుకోవాని ఆదేశించారు. అనంతరం వివాదాస్పద కేసుల్లో సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించి కోర్టుల్లో కన్విక్షన్లు సాధించిన పోలీస్ అధికారులకు అభినందన పత్రాలు అందజేశారు.

## సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతా

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం, కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తానని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హామీ ఇచ్చారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మల్లన్నతో జరిగిన అధ్యాపకుల ఆత్మీయ సమావేశంలో అధ్యాపకులు డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సునీత, డాక్టర్ చందూలాల్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ రమాదేవి, పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా ఎమ్మెల్సీ మల్లన్న స్పందిస్తూ విశ్వవిద్యాలయాలలో నెలకొన్న విద్యార్థుల అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచారు. గతంలో పార్ట్ టైం కాంట్రాక్ట్ అధ్యాపకుల ఉద్యమానికి మద్దతు ఇచ్చానని ప్రొఫెసర్ సస్పెన్షన్ విషయంలో జోక్యం చేసుకున్నానని తెలియజేస్తూ భవిష్యత్తులో విశ్వవిద్యాలయాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారంకోసం పార్టీ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాల న్యాయ యాత్ర చేపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్, డాక్టర్ బాలు, డాక్టర్ సురేష్, డాక్టర్ చందర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఫరా, ఫాతిమా, డాక్టర్ మాధవి, డాక్టర్ సదానందం, డాక్టర్ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వ విద్యాలయం మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతీఏటా జనవరి మొదటి శనివారం నిర్వహించుతున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర కె.బిక్షాలు తెలిపారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం ఉపకులపతి కె. ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.వి.వైష్ణవి, ఆచార్య ఎమ్.ఇస్తారి, ప్రొఫెసర్ ఎమ్. సదానందం, డాక్టర్ టి.అర్చన, ఎమ్.వేణుగోపాల్ రెడ్డి పాల్గొంటారని, ఈ సమ్మేళనానికి విద్యార్థులు, బోధన, బోధ నేతర ఉద్యోగులు అందరూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్‌కి ఉదయం 10గంటలకి హాజరు అవ్వాలని డాక్టర్ కె. బిక్షాలు కోరారు.

## వరంగల్ జిల్లా విజ్ఞాన సర్వస్వము పుస్తకావిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :



వరంగల్, ఓరుగల్లు విజ్ఞాన సర్వస్వ సమితి ఆధ్వర్యంలో డాక్టర్ గుంజి వెంకటరత్నం, ప్రధాన సంపాదకులుగా వరంగల్ జిల్లా విజ్ఞాన సర్వస్వము" పుస్తకాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో ఓరుగల్లు ప్రశస్తి, జిల్లా నైసర్గిక స్వరూపం, చరిత్ర సంస్కృతి, శాసనాలు, దేవాలయాలు, సాహిత్యరంగం, ఎన్నో అంశాలు ఉనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, మాజీ రిజిస్ట్రార్‌లు ఆచార్య ఎ.శంకరయ్య, ఆచార్య ఎ.సదానందం, సి.కే.ఎం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ గుంజి వెంకటరత్నం, ఆచార్య రాజేందర్‌కట్ల, ఆచార్య ఎస్.నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో కర్తవ్యపథ్ అరేడ్‌కు ఎన్నికైన కేయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థి నాగ శ్రీకర్

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 22 ప్రభాతవార్త :



కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, కేయూ క్యాంపస్‌కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గెడెల నాగ శ్రీకర్ (ఫైనల్ ఇయర్ సిఎస్‌డీ విద్యార్థి) 2026, జనవరి 23 నుంచి 26 వరకు న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక అతిథిగా పాల్గొనడానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.రమణ, కేయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ ఈ.నారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, బోధనా బోధనేతర సిబ్బంది ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గురుకులాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం

**ప్రిన్సిపల్ సరిత**

రాయపర్తి ప్రభాతవార్త



22గురుకుల ప్రవేశ పరీక్ష పై ప్రచారం.. రాయపర్తి: సాంఘిక సంక్షేమ గురుకులాలో ఉచిత భోజన వసతి పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని రాయపర్తి గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత అన్నారు. గురువారం రాయపర్తి మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష పై ప్రజలకు అవగాహనను కల్పించేందుకు, ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ వరకు ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గురుకులాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ఉచిత, నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాలలో అన్ని వసతులను కల్పిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారని దీనిని విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని కోరారు.

## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన దామెర మండల ఎస్ఐ కొంక అశోక్

దామెర, జనవరి22(ప్రభాతవార్త)



నూతన సంవత్సర వార్త క్యాలెండర్ను దామెర ఎస్ ఐ,కొంక అశోక్ దామెర పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దామెర ఎస్ ఐ అశోక్ మాట్లాడుతూ, వార్తాపత్రిక వాస్తవాలను ఆధారంగా చేసుకొని ఎలాంటి భయాలు లేకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు ప్రచురిస్తు సమాజంలో ముందుకు వెళుతున్న వార్త పత్రిసమాజంలో పోలీసుల పాత్ర శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడటం, నేరాలను అరికట్టడం, ప్రజలకు భరోసా కల్పించడం, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడం, సామాజిక అవగాహన కల్పించడం. వీరు ప్రజలకు చైతన్యంతీసుకురావడంలోనూ, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు చేరవేయడంలోనూ, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తారు. అన్నారు. పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ లు,పోలీస్ స్టేషన్ సిబ్బంది.దామెర మండల్ వార్త విలేకర్సదిరం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**కొత్తకొండ ఏఈ శ్రీనివాస్..**

భీమదేవరపల్లి: జనవరి 22 (ప్రభాత వార్త)




విద్యుత్ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించినట్లు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులు గ్రామంలోని విద్యుత్ సమస్యలను తీర్చడం కోసం వారంలో మూడు రోజుల పాటు ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని సూచించారు. విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912 సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిని లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

జనవరి 22,దామెర మండలం ప్రభాత వార్త.



ఈరోజు 22.01.2026 రోజున 56 కల్యాణ లక్ష్మీ ్మ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి చేతుల మీదగా రైతు వేదిక దామెర నందు ఇవ్వడం జరిగినది.సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రజా ప్రభుత్వం దుసుకెళ్తుందని ఎమ్మెల్యే కొనియాడాడు అలాగే దామెర మండలానికి మంజూరైనా డైరీ ని తొందరలో పనులు మొదలు పెడతామని ఎమ్మెల్యే చెప్పాడు.ఈ కార్యక్రమంలో దామెర తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి ్మ దేవి, ఎంపీడీఓ కల్పన, వ్యవసాయ అధికారి రాకేష్ ఎస్ఐ అశోక్ మరియు దామెర, లాదేల్లా, వెంకటాపూర్, పుక్కుర్తి, ఊరుగొండ, తక్కల్లాపాడు, పసరగొండ గ్రామ సర్పంచులు,వార్డ్ మెంబర్స్ సదిరం వంశీ, ఇమ్మడి రజినీకార్,సీనియర్ నాయకులు మన్నెం ప్రకాష్ రెడ్డి, బిళ్ళ రమణ రెడ్డీ, సదిరం పోచయ్య,దూరిశెట్టి బిక్షపతి,పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**తాసిల్దార్ నిరక్ష్యంపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆగ్రహం**

ఆత్మకూర్, జనవరి 22 (ప్రభాతవార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికే అంకితమై పనిచేస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి ్మ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని 39 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదల జీవితాల్లో భద్రత, గౌరవం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు.అయితే కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ముందుగా సరైన విధంగా తెలియజేయకపోవడంపై స్థానిక తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కనీస సమాచారం ఇవ్వడంలోనూ బాధ్యత లేకపోవడం సరికాదని మండిపడ్డారు. అధికారుల నిరక్ష ్యంల్లో వల్ల ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, గూడెపహాడ్ సర్పంచ్ పరికి రమేష్ బాబు, నీరుకుల్లా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరజ తడక శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ కిన్నెర ప్రేమ్ చందు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, పి.వెంకన్న

కాజీపేట్ జనవరి22(ప్రభాతవార్త)



నూతన సంవత్సర వార్త క్యాలెండర్ కాజీపేట్ ట్రాఫిక్ఇన్స్పెక్టర్,పి.వెంకన్న కాజీపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాజీపేట్ ట్రాఫిక్ఇన్స్పెక్టర్,పి.వెంకన్న మాట్లాడుతూ, వార్తాపత్రిక వాస్తవాలను ఆధారంగా చేసుకొని ఎలాంటి భయాలు లేకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు ప్రచురిస్తు సమాజంలో ముందుకు వెళుతున్న వార్త పత్రిసమాజంలో పోలీసుల పాత్ర శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడటం, నేరాలను అరికట్టడం, ప్రజలకు భరోసా కల్పించడం, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడం, సామాజిక అవగాహన కల్పించడం. వీరు ప్రజలకు చైతన్యం తీసుకురావడంలోనూ, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలకు చేరవేయడంలోనూ, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తారు. అన్నారు.ఈ కార్యక్రమంలో కాజీపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు,పోలీస్ స్టేషన్ సిబ్బంది.కాజీపేట్ మండల్ వార్త విలేకర్మాతంగి.ప్రవీణ్,హనుమకొండ జిల్లా టౌన్ వాప్తిలేకర్.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## పరకాల నుండి మేడారం జాతరకు 160 ప్రత్యేక బస్సులు

**మహిళలకు జీరో టికెట్**

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

**పరకాల డిపో మేనేజర్ రాం ప్రసాద్**

పరకాల జనవరి 22 (ప్రభాత వార్త )



మహా కుంభమేళా మేడారం సమ్మక్క సారమ్మ జాతరకు పెద్దపల్లి నుంచి 160 ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడుపుతున్నట్లు పరకాల డిపో మేనేజర్ రాం ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.పరకాల పట్టణంలోని పశువుల సంత మైదానం నుంచి 160 ఆర్టీసీ బస్సులను ఈనెల 26 నుంచి 31వరకు నడుపనున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. తాత్కాలిక మరుగు దొడ్లు, మంచి నీటి సౌకర్యం, మెడికల్ క్యాంపు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులో సురక్షి తంగా తీసుకువెళ్లి.. మళ్లీ తిరుగు ప్రయాణం సురక్షి తంగా గమ్య స్థానానికి చేరుస్తామని తెలిపారు.మహిళలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని మహాలక్ష్మి ్మ స్కీమ్ (జీరో టికెట్) వర్తిస్తుందని స్పష్టం చేశారు. పరకాల నుంచి మేడారం వరకు పిల్లలకు టికెట్ రూ. 150, పెద్దలకు టికెట్ రూ. 250,జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల నుంచి పిల్లలకు 150,పెద్దలకు 260,గణపురం నుంచి పిల్లలకు 120, పెద్దలకు 200 ఉంటుందన్నారు. మేడారం జాతరకు వెళ్లే భక్తులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులలో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన కాజిపేట్ ఇన్స్పెక్టర్,సుధాకర్ రెడ్డి

కాజిపేట్ జనవరి22(ప్రభాతవార్త)

నూతన సంవత్సర వార్త క్యాలెండర్ కాజిపేట్ ఇన్స్పెక్టర్,సుధాకర్ రెడ్డి,కాజిపేట్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కాజిపేట్ ఇన్స్పెక్టర్,సుధాకర్ రెడ్డి,మాట్లాడుతూ, సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాప్రోషిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ వార్తా పత్రిక వాస్తవాలను ఆధారంగా చేసుకుని,ఎలాంటి భయాలు లేకుండా నిర్భయంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిందన్నారు.రాజకీయాలు, క్రీడలు, వినోదం, స్థానిక !! అంతర్జాతీయ



సంఘటనల గురించి వార్తలు అందించి ప్రజలకు అవగాహన కల్పిస్తాయి.ప్రజలను చైతన్యవంతం చేసి, స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజలను మేల్కొలపడంలో ముఖ్య పాత్ర పోషించాయి.పోలీసుల విధులను, కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచుతాయి.ప్రభుత్వ బాధ్యతలను గుర్తుచేయడం,ప్రభుత్వ ప్రజాస్వామ్య సమాజంలో, వార్తాపత్రికలు ప్రజల హక్కులను కాపాడే కాపలాదారు పాత్రను పోషిస్తాయి. ఇది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుంది. ఇతర దేశాలలో జరుగుతున్న సంఘటనలు, పరిణామాల గురించి సమాచారాన్ని అందించడం ద్వారా వార్తాపత్రికలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలతో మనల్నిఅనుసంధానిస్తాయి. అన్నారు.ఈ కార్యక్రమంలో కాజిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్సైలు,పోలీస్ స్టేషన్ సిబ్బంది. కాజిపేట్ మండల్ వార్త విలేకర్,మాతంగి.ప్రవీణ్,హనుమకొండ జిల్లా టౌన్ వాప్తిలేకర్.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డు కౌన్సిలర్ బరిలో గంట కళావతి

### బీఆర్ ఎస్ పార్టీ నుంచి పోటీకి సిద్ధం

### ప్రజాసేవ కోసం ప్రజల ముందుకు మహిళ అధ్యక్షురాలు

**పరకాల జనవరి 22 (ప్రభాత వార్త)**



పరకాల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల రాజకీయ వేడీ మొదలైంది. వార్డుల వారీగా రిజర్వేషన్లు రావడంతో మున్సిపల్ కౌన్సిలర్ బరిలో తాము ఉంటున్నామని ఇప్పటి నుంచే ఆయా వార్డుల నుంచి పోటి చేసే అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఇందులో భాగంగానే మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు నుంచి పరకాల పట్టణ మహిళ కమిటీ అధ్యక్షురాలు గంట కళావతి కౌన్సిలర్ బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. 12వ వార్డులో రిజర్వేషన్ కలిసి రావడంతో బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా కళావతి పోటీ చేయనున్నారు. 12 వ వార్డు ప్రజల సమస్యలు, వార్డు అభివృద్ధి కోసం తనవంతు కృషిచేసేందుకు కౌన్సిలర్ బరిలో కళావతి పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పాలన, ఆయన ప్రవేశపెట్టిన ప్రజాపథకాలే బిఆర్ఎస్ పాపికి ప్రధాన బలం అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ 12వ వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, ప్రజా సేవే లక్ష ్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వార్డును అని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 12వ వార్డు ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## తెలుగు జాతీయ దినపత్రిక వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన కాజిపేట్ తహశీల్దార్

**కాజిపేట్ జనవరి22(ప్రభాతవార్త)**



నూతన సంవత్సర వార్త క్యాలెండర్ కాజిపేట్ మండల్తహశీల్దార్,సిహెచ్.రాజు మండల తహిశీల్దార్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ సిహెచ్.రాజు మాట్లాడుతూ, సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ వార్తా పత్రిక వాస్తవాలను ఆధారంగా చేసుకుని,ఎలాంటి భయాలు లేకుండా నిర్భయంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిందన్నారు.సమాజంలో పత్రిక పాత్ర ప్రజలను చైతన్యపరచడం, ప్రభుత్వ పనితీరును సమీక్షి ంచడం, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజాభిప్రాయాన్ని రూపొందించడం, సంస్కృతిని ప్రోత్సహించడం, వినోదాన్ని అందించడం వంటివి. ఇది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షి ంచడంలో కీలకమైనఖినాలుగో స్తంభంఖిగా పనిచేస్తుంది, విద్యావంతులను చేయడంలో, మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా,సహాయపడుతుంది.అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ.కృష్ణ, ఆపరేటర్.శ్రీను మండల సిబ్బంది కాజిపేట్ మండల్ వార్త విలేకర్ మాతంగి.ప్రవీణ్,హనుమకొండ జిల్లా టౌన్ వావ్తిలేకర్.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వైద్యుల విభాగం అధ్యక్షులుగా సునీత రవికిరణ్

**కోరుట్ల, ప్రభాతవార్త :**

తెలంగాణ ఐఎంఎ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వీతి అనూప్ ఆధ్వర్యంలో కోరుట్ల మహిళా వైద్యుల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా డాక్టర్ సునీత రవికిరణ్, ప్రధాన కార్యదర్శిగా గీత ఇంద్రనీల్, కోశాధికారిగా విజయశ్రీ, ఉపాధ్యక్షురాలుగా ప్రియాంక, సహాయ కార్యదర్శిగా అనురాధా జగదీశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధికి వ్యాక్సినేషన్, మహిళా భద్రత, పోషకాహారం, కెరియర్ గైడన్స్ పై అవగాహన కల్పించడానికి కృషి చేస్తామన్నారు.

## బెల్ట్ షాపులు గ్రామీణులకు ఎటిఎం

### నిషేధం మాటున విచ్చలవిడి !

### ఆదాయానికి భరోసా!

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాల ప్రాంతంలోని పరకాల పట్టణం, మండలాల పరిధిలోని గ్రామాలలో బెల్ట్ షాపుల దందా యదేచ్ఛగా కొనసాగుతోంది. ఆయా మండల కేంద్రాల్లో, పట్టణ పరిధిలోని వైన్ షాపులు తెరవడానికి ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సమయాన్ని నిర్దేశించారు. టెండర్ లో పొందిన వైన్ షాపుల యజమానులు ఎక్సైజ్ శాఖ నిర్దేశిత సమయాలను పాటించకుండా ఉదయం 11 గంటలకు వైన్ షాపులు తెరుస్తున్నారు. అంతకు ముందు సమయంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన బెల్ట్ షాపుల నిర్వాహకులకు సరుకులు పంపిణీ చేయడం గమనార్హం. అలాగే పట్టణ ప్రాంతాల్లోని బెల్ట్ షాపులకు కూడా వెసులుబాటు కల్పిస్తున్నారు. వారి వద్ద ఉదయం 4 గంటల నుంచి 11 గంటల వరకు మద్యం అమ్మకాలు జరిగిన పిత పనే వైన్ షాపులు తెరుస్తున్నారు. దాంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల్లో ఖి ఎనీ టైం మద్యం ఖి అన్న చందంగా మత్తు దందా కొనసాగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు గ్రామీణ ప్రాంత మహిళలు బెల్ట్ షాపుల వల్ల దినమంతా కష్టపడి సంపాదించిందంతా భర్తల తాగుడుకే పోతుందని, ఇల్లు గుల్ల అవుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బెల్ట్ షాపులు నిషేధిస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీని నమ్మి ఓటేస్తే మోసం చేశారని, ఈ సందర్భంగా మద్యపాన నిషేధాన్ని అమలు చేసిన ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గుర్తుకు తెస్తున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో మద్యం అవసరం ఎంతైనా ఉంటుంది. ఇప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బెల్ట్ షాపులను నిషేధించక పోవచ్చనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. విశేషమేమిటంటే గ్రామాల్లోని కిరాణా షాపులు సైతం బెల్ట్ షాపులను కొనసాగిస్తూ మినీ బార్లను తలపింపజేయడం గమనార్హం.కిరాణ కొట్టులే.. బెల్ట్ షాపులు...ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు భయంభయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అయితే బెల్ట్ షాపులంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. గ్రామాల్లో ఉన్న కిరణాషాపుల్లోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో అడపాదడపా దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు మళ్లీ గ్రామాల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు.తరుచూ గొడవలు...ప్రధానంగా రాత్రి వేళల్లో నిత్యం ఘర్షణలు జరుగుతున్నాయని, దీంతో ఆ సమయంలో ఇళ్లనుంచి బయటకు రావాలంటేనే భయపడాల్సి వస్తుందని జనం వాపోతున్నారు. కొంద రు పీకలదాకా తాగి రోడ్డుపై పడిపోతుండడంతో వారిని భుజానికెత్తుకొని ఇళ్లకు చేరుస్తున్న ఘటనలు రోజూ చూస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. మద్యం దుకాణాల నిర్వాహకులు గ్రామాల వారీగా బెల్టు దుకాణాలకు అప్పుగా మద్యం ఇస్తుండడంతో వీటి సంఖ్య భారీగా పెరిగిపోతోందని, పెట్టుబడి కూడా లేకపోవడం.. భారీగా ఆదాయం వస్తుండడంతో గ్రామాల్లో పెద్దఎత్తున బెల్టు దుకాణాల సంఖ్య పెరిగి పోటీలు పడి అమ్మకాలు సాగిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. టాస్క్ఫోర్స్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఇదంతా జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**రామగిరి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీ చేతుల మీదుగా గురువారం తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు. సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలి, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయంచేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేస్తూ అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు. తదుపరి మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి, టిపియుయస్ క్యాలెండరును ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు వేముల సతీష్ కుమార్, అనుమాండ్ల రాజశేఖర్, ధర్మపురి శ్రీవాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బండి సంతోష్ భార్గవ్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణలతో పాటు ప్రాథమిక సభ్యులు చింతకింది శ్రీనివాస్, దొంతుల సురేష్, డాక్టర్ ఒల్లాల రామకృష్ణ, కోడూరి రమేష్, దుస్స రవీందర్, గుడిమల్ల సత్యనారాయణ తదితరులున్నారు.

## అగ్రంపహాడు సమ్మక్క జాతరలో మొదలైన భక్తుల సందడి

**ఆత్మకూరు ప్రభాతవార్త జనవరి 22**



ఆత్మకూరు మండలం అగ్రంపహాడు సమ్మక్క జాతరలో భక్తుల సందడి ప్రారంభమైంది. వందలాది మంది భక్తులు తరలివచ్చి సమ్మక్క-సారలమ్మలను భక్తిశ్రద్ధలతో కొలిచి మొక్కులు సమర్పిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ జాతరకు రాష్ట్రం నలుమూలలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు హాజరవుతున్నారు.మేడారం తర్వాత రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన అగ్రంపహాడు సమ్మక్క జాతరకు ఈసారి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ సబరీష్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీటి వసతి, ఎండ నుంచి రక్షణకు తడకలు ఏర్పాటు చేశారు.ప్రధాన పూజారి తెలిపిన వివరాల ప్రకారం 28వ తేదీన సారలమ్మ దేవతను గద్దెల వద్దకు తీసుకువస్తారు. 29న సమ్మక్క దేవతను అగ్రంపహాడు నుంచి గద్దెకు తీసుకువస్తారు. 30న భక్తులు దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పిస్తారు. 31న దేవతలను తిరిగి వనంలోకి చేర్చనున్నారు.జాతర సందర్భంగా భక్తుల రాకపోకలతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు...భక్తులు సహకరించాలిఈవో నాగేశ్వరరావు..అగ్రం పహాడ్ సమ్మక్క జాతర దేవాదాయ శాఖ ఈవో నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, అగ్రంపహాడు సమ్మక్క జాతరకు వచ్చే భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. స్నాన ఘట్టాలు,తాగునీరు, మరుగుదొడ్లు,కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆస్వస్థత పడ్డ భక్తుల కు వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య చర్యలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పోలీసు బందోబస్తు పూర్తి స్థాయి లో ఉన్నట్లు చెప్పారు. భక్తులు క్రమశిక్షణతో క్యూ లైన్లలో దర్శనం చేసుకుని అధికారులకు సహకరించాలని కోరారు..

## గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన ..ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**ప్రభాతవార్త సుబేదారి:**



తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్తు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , విద్యుత్తు ఉద్యోగ సంఘ ప్రతినిధులతో కలిసి నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, విద్యుత్తు శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**ఏ బి ఎస్ ఎఫ్, ఎం ఎస్ ఎఫ్, ఎస్ ఎస్ యు విద్యార్థి సంఘాల ధర్నా**

జనవరి 22, ప్రభాతవార్త, హనుమకొండ టౌన్ :



నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలనీ బుధవారం కెయూ గ్రంథాలయం దగ్గర నుండి కెయూ సెకండ్ గేట్ వరకు ఏభిఎస్ఎఫ్, ఎమ్ఎస్ఎఫ్, ఎస్ఎస్ యు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ తీసి గేట్ ముందే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఏభిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్, ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రములో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు సంత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ ని నమ్మి కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేస్తె తెలంగాణా రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది. తెలంగాణాకు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి అయ్యారు కానీ నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేయడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల మీద పోలీస్ లతో లాఠీ చార్జ్ చేయిస్తున్నారనీ అన్నారు. నిరుద్యోగులను వాడుకొని గద్దెనెక్కిన రేవంత్ అధికార మదంతో విర్ర విగుతు నిరుద్యోగుల రక్తం కళ్ళ చూస్తున్నాడని కొత్త నోటిఫికేషన్లు రాకపోగా అభయ హస్తం లో ఇచిన హామీలన్నీ నీటి బుడగలై తేలిపోయాయని అన్నారు. ప్రజా పాలన పేరిట ప్రజా వంచనకు పాల్పడుతున్న రేవంత్ సర్కారు కు తగిన గుణపాఠం నేర్పే రోజు దగ్గర పడిందన్నారు. నిర్బంధాలు మాని, నిరుద్యోగ న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని, విద్యార్థి నిరుద్యోగులపై రేవంత్ రెడ్డి కక్ష సాధింపులకు పాల్పడకుండా నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే మాత్రం మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ ఓడించడానికి నిరుద్యోగులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు అడ్డా రాజేష్ , ప్రధాన కార్యదర్శి రాయరాల నరసింహ, ఉపాధ్యక్షులు చల్ల శ్రీకాంత్, ఉదయ్, సాయి, చంటి, కళ్యాణి, ప్రసన్న ,అపర్ణ, కృష్ణ, వేణి ,పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## నివురు గప్పిన నిప్పు... పార్టీలకుంపటి

**స్థానాలపై ఖిలధికారఖి గురి!!**

**రిజర్వేషన్ ఖరారులో ఉత్తేజం !!**

**గత ఫలితాలపైనే లక్ష్యంగా పరకాల మున్సిపోల్స్**

(ప్రభాతవార్త పరకాల)



పరకాల పురపాలక సంఘం ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక తీరు నివురు గప్పిన నిప్పులా పార్టీల కుంపట్లు ఉన్నాయని చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్ ల ఖరారు ప్రకటించడంతో ఆశావహుల్లో ఉత్సాహ ఊరుకులు వేస్తోంది. కాగా ఆయా పార్టీల్లో ఉన్న అసమ్మతి వర్గంతో తమ పాచిక పారేనా అనే సంశయంలో ఆశావహులు కొట్టుమిట్టాడుతున్నారు. బరిలో నిలిచి పోటీ చేయాలనే తలంపు ఉన్నప్పటికీ మరోవైపు అసమ్మతి రాగాల నస పెరిగిపోయిందని పలువురు అభ్యర్థులు వాపోతున్నారు. ఈ పోకడ ప్రధానంగా అధికార పార్టీలో అధికంగా ఉందని పార్టీ వర్గీయులే చెబుతున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వలస వెళ్ళారు. దానినే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో కొత్త నీరు చేరిందని పేర్కొనడం గమనార్హం. కాగా గత మున్సిపల్ ప్రభుత్వం హయాంలోని పాలకవర్గం తిరిగి పదవులు పొందాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ చేరారనే ఆరోపణ ప్రారంభం నుంచి వస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో నాలుగు గ్రూపులకు సంబంధించిన నాలుగు స్తంభాలాట కొనసాగుతున్న తంతు అందరికి తెలిసిందే. టికెట్లు పందేరం కాగా ప్రధాన పార్టీల బాగోతం బహిర్గతం కానుందని ఆయా వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇదిలా ఉండగా రెండు పర్యాయాలు స్థానిక సంస్థలతో పాటు అసెంబ్లీలోనూ గెలిచిన బిఆర్ఎస్ పార్టీ రెండవ స్థానంలోకి చేరిందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పరకాల మున్సిపాలిటీలో దాన్ని సుస్థిరం చేసుకోవాలని ఆ పార్టీ వర్గీయులు పావులు కదుపుతున్నట్లు తెలిసింది. రెండు పర్యాయాలు పరకాల మేజర్ గ్రామ పంచాయతీ పురపాలకపై జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ కృతి నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తున్నది. ఏమైనప్పటికి పరకాల పురపాలకం రసకందాయకంగా మారనుందని అందరు అంటున్న మాట. ఇప్పటికే చాలామంది యువకులు నామినేషన్ లు వేయడానికి సన్నద్ధమవుతున్న ఉదంతాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ఏకగ్రీవాలు అనే మాట వద్దు. ఎన్నికలే ముద్దు. అని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనివ్వమని యువజనులు అంటున్నారు.

## మేడారం పరిరక్షణే ధ్యేయం

**22 భాషల భారీ బ్యానర్‌తో వినూత్న అవగాహన ర్యాలీ**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ ఎన్. రవి**

ప్రభాతవార్త సుబేదారి:




హనుమకొండ కలెక్టరేట్ ఎదుట ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మేడారం పరిరక్షణ కోసం 22 భాషల భారీ బ్యానర్‌తో నిర్వహించిన వినూత్న అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, సామాజిక వేత్తలు ఇ.వి. శ్రీనివాస్ రావు, డాక్టర్ సి.హెచ్. భద్ర తదితరులు.మేడారం మహాజాతర పవిత్రతను, అక్కడి అటవీ సంపదను పరిరక్షి ంచడమే లక్ష ్యంగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ అవగాహన ర్యాలీతో పాటు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ కోసం భారత రాజ్యాంగం గుర్తించిన 22 భాషల్లో రూపొందించిన భారీ క్లాత్ బ్యానర్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లాస్టిక్ రహిత మేడారం కోసం ఇచ్చిన సందేశం ప్రజలను ఆలోచింపజేసింది.ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొని, పర్యావరణ పరిరక్షణ కోసం చేపడుతున్న ఈ తరహా వినూత్న కార్యక్రమాలను అభినందించారు. మేడారం వంటి పవిత్ర ప్రాంతాల్లో ప్రజల సహకారంతోనే ప్లాస్టిక్ నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్లాస్టిక్ రహిత మేడారం జాతరకు పిలుపుఈ నెల 28 నుండి 31 వరకు ములుగు జిల్లా తాడువాయి మండలంలో జరగనున్న ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను పూర్తిగా 'ప్లాస్టిక్ రహిత' జాతరగా మార్చాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని సామాజికవేత్త, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు అడవిని, అటవీ జీవ వైవిధ్యాన్ని కాపాడాలని, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు అడవిలో వదిలివేయకూడదని కోరారు.అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నంఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్. భద్ర మాట్లాడుతూ"గత 14 సంవత్సరాలుగా మా సంస్థ మేడారంలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం నిరంతరం పనిచేస్తోంది. ఈసారి జాతరకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష ్యంతో, పర్యావరణానికి హాని చేయని వస్త్రంతో 22 భాషల్లో నినాదాలు రాసిన భారీ బ్యానర్‌ను రూపొందించాం. ఇది చరిత్రలో నిలిచిపోతుంది" అని అన్నారు.కోట్లాది ప్లాస్టిక్ వ్యర్థాలతో మేడారానికి ముప్పుఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ"ఈసారి జాతరకు సుమారు 2.5 నుంచి 3 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఒక్కొక్కరు సగటున 10–20 ప్లాస్టిక్ కవర్లు లేదా బాటిళ్లు వాడితే, 10 నుంచి 15 కోట్ల ప్లాస్టిక్ వ్యర్థాలు అడవిలో చేరే ప్రమాదం ఉంది. ఇది మేడారం అడవిని కాలుష్య కాసారంగా మారుస్తుంది. భక్తులు బాధ్యతగా ప్లాస్టిక్‌ను త్యజించి అడవి తల్లిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షి తంగా ఉంటుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల నినాదాలతో మారుమోగిన ప్రాంతంఈ ర్యాలీలో కాకతీయ పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని" సేవ్ మేడారం క్లీన్ మేడారం గ్రీన్ మేడారం"అంటూ నినాదాలు చేయగా, ఆ ప్రాంతమంతా పర్యావరణ సందేశంతో మారుమోగింది.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలోకాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పిట్టల వెంకన్న, ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పటేల్,జాతీయ యువజన కార్యదర్శి సుమేర్, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల రాంప్రసాద్,దయాప్రసాద్,సామాజిక కార్యకర్త చంద్రప్రకాష్, జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం యువరాజ్, రోషన్ గైక్వాడ్, బాగడి రమేష్, అనికేత్, సంస్థ అంబాసిడర్ అద్విత్ తదితరులు పాల్గొన్నారు.




**నిన్న హరీష్ రావు, నేడు కేటీఆర్ కి**

# సిట్ నోటీసులు రాజకీయ కక్ష సాధింపు చర్యలే

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

జనవరి 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలో కమిషన్ల పేరిట, నోటీసుల పేరిట, సిట్ పేరిట, విచారణల పేరిట ప్రతిపక్ష నాయకులను రాజకీయంగా వేధించే ప్రయత్నం చేస్తోంది అని ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు కి, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కేటీఆర్ కి నేడు సిట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపు చర్యలుగానే తెలంగాణ సమాజం భావిస్తోంది అని అన్నారు.పాలన చేత కాక ప్రజల తరపున ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను కాంగ్రెస్ సర్కారు టార్గెట్ చేస్తోంది.కమిషన్ల పేరిట, విచారణ పేరుతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాయిని తగ్గించాలని, తప్పుగా చూపాలనే కుట్రలు, కుతంత్రాలకు కాంగ్రెస్ సర్కారు ఒడిగట్టింది. పాలకులు, ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎంత వేధించాలని చూసిన బాధ్యత గల ప్రతిపక్షంగా, ఉద్యమకారులుగా, స్వరాష్ట్ర సాధకులుగా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు న్యాయస్థానాల మీద, ప్రజాస్వామ్యంపై గౌరవంతో నిజాయితీగా సమాధానాలు ఇస్తూనే, ప్రజల తరపున పోరాడుతారు అని అన్నారు.420 హామీలు, 6 గ్యారంటీలు అమలు చేతకాకే ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టాలని చూస్తోంది. ఉద్యమబిడ్డలుగా కేసులు, నోటీసులు వారికి ఇవి ఏం కొత్తకావు, ప్రతిపక్ష నాయకులను వేధించడం ద్వారా పాలకులు ప్రజల దృష్టి మరల్చాలని అనుకోవడం



వారి అవివేకం మాత్రమే, వారి చిల్లర చేష్టలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అదరరు బెదరరు. 2 ఏండ్లలో అమలు కాని హామీలు ఇచ్చి, ఎగవేతలు, కోతలతో ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైంది.వ్యతిరేకత కప్పి పుచ్చుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ కాంగ్రెస్ చేస్తోంది అని విమర్శించారు.ఎన్ని చేసిన, ఎన్ని కేసులు పెట్టిన ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటా... ప్రజా క్షేత్రంలో ప్రజల తరపున పోరాడుతాం, బి ఆర్ ఎస్ పార్టీ అగ్ర నాయకత్వానికి బీఆర్ఎస్ గులాబీ దండు ఎల్లవేళలా తోడుగా ఉంటుంది అని అన్నారు.